TEL: T/TG/ 2024/0814

# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు     తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY

## విలేఖరులు కావలెను...

మన వెలుగు తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను,
తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు
రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..
మరిన్ని వివరాలకు సంప్రదించండి...

నెట్ వర్క్ ఇంచార్జి సెల్ : 9533397954

పబ్లిషర్: హైదరాబాద్ | సంపుటి : 01 | సంచిక :99 | మంగళవారం 26-11-2024 | పేజీలు : 5 | వెల :4/-

# అదానీ డబ్బు తెలంగాణకు వద్దు..

- ఆ వంద కోట్ల విరాళం రిజెక్ట్ - సీఎం రేవంత్
- నిరాకరిస్తూ లేఖ పంపామన్న రేవంత్
- స్కిల్ వర్సిటీకి ఎన్నో ప్రైవేటు సంస్థలు సాయం చేస్తున్నాయి
- కేసులు మాఫీ, పైరవీల కోసం ఢిల్లీకి వెళ్లడం లేదు
- స్పీకర్ ఓం బిర్లా కూతురు పెళ్లికి వెళ్తున్నాం
- బీఆర్ ఎస్ హయాంలోనే అదానీకి ప్రాజెక్టులు కట్టబెట్టారు
- అదానీ వ్యవహారంతో తెలంగాణకు సంబంధం లేదు..
- విమర్శలు గుప్పించిన సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్ : ప్రముఖ పారిశ్రామిక వేత్త గౌతమ్ అదానీ వార్తల్లోకి ఎక్కారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన యంగ్ ఇండియా స్కిల్ యూనివర్శిటీ కోసం ఎంతో మంది నిధులు ఇచ్చారని తెలిపారు. అదానీ సంస్థ కూడా కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద రూ. 100 కోట్ల రూపాయాలను 'యంగ్ ఇండియా స్కిల్ యూనివర్శిటీ' కి విరాళం ఇచ్చిందని పేర్కొన్నారు. అయితే అదానీ ఇస్తానన్న రూ. 100 కోట్లను తెలంగాణ ప్రభుత్వం స్వీకరించడానికి సిద్ధంగా లేదని స్పష్టం చేశారు. ఆ డబ్బు బదిలీ చేయొద్దని అదానీ గ్రూప్ కు లేఖ రాసినట్లు కూడా తెలిపారు. అదానీ నుంచి తెలంగాణ ప్రభుత్వం నిధులు సేకరించినట్లు తప్పుడు ప్రచారం చేస్తున్నారని రేవంత్ రెడ్డి మండిపడ్డారు. అనవసర వివాదాల్లోకి తెలంగాణ ప్రభుత్వాన్ని లాగొద్దని అన్నారు. అంతేకాక ప్రభుత్వానికి నష్టం కలిగించేలా వార్తలు రాయవద్దని మీడియా మిత్రులను కూడా ఆయన కోరారు.



తెలంగాణలో నూతనంగా ఏర్పాటు చేయనున్న స్కిల్స్ యూనివర్సిటికీ అదానీ సంస్థలు సీసీఎస్ కింద ఇచ్చిన ₹100 కోట్ల విరాళం తీసుకోవడం లేదని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు అదానీ సంస్థలకు లేఖ రాసినట్టు చెప్పారు. జూబ్లిహిల్స్‌లోని సీఎం నివాసంలో సోమవారం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. స్కిల్ వర్సిటీకి అన్ని సంస్థలు విరాళాలు ఇచ్చాయని, అలాగే అదానీ సంస్థ కూడా ఇచ్చిందని రేవంత్ చెప్పారు.అదానీ నుంచి తెలంగాణ ప్రభుత్వం నిధులు సేకరించినట్లు ప్రచారం జరుగుతోందని, ఇది అవాస్తవమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. చట్టబద్ధంగా నిర్వహించే టెండర్లలో అందరికీ సమాన అవకాశాలు ఉన్నాయని స్పష్టం చేశారు. అదానీ అంశంపై దేశవ్యాప్తంగా దుమారం రేగుతోందన్నారు. అయితే అదానీ వ్యవహారంతో తెలంగాణకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. తాము కేసులు మాఫీ, పైరవీల కోసం ఢిల్లీకి వెళ్లడం లేదని చెప్పారు. కాగా, స్పీకర్ ఓం బిర్లా కూతురు పెళ్లికి ఢిల్లీ వెళ్తున్నట్టు తెలిపారు. బీఆర్ ఎస్ పాలనలోనే అదానీకి అనేక ప్రాజెక్టులు కట్టబెట్టారని విమర్శలు చేశారు. తాను ఎన్ని సార్లయినా ఢిల్లీ వెళతానని, కేసుల మాఫీ కోసం కాళ్లు పట్టుకోవడానికి వెళ్లడం లేదని సీఎం రేవంత్ అన్నారు. తమ ఢిల్లీ పర్యటనపై కొందరు అవాకులు, చివాకులు

మిగతా 2లో

## సానుకూలంగా చర్చించుకుందాం సహకరించండి

- విపక్షాలకు ప్రధాని మోపిలుపు
- శీతాకాల పార్లమెంట్ సమావేశాల నేపథ్యంతో ప్రధాని ప్రసంగం
- పిడికెడు సభ్యుల అలజడితోనే సమస్యలు
- స్వార్థ ప్రయోజనాలు వీడనాడాలని హితవు



ఢిల్లీ : న్యూఢిల్లీ - పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో విపక్ష పార్టీలు, ఉభయ సభల సభ్యులు సరైన చర్చ జరిగే విధంగా సహకరించాలని ప్రధాని నరేంద్ర మోదీ సూచించారు. భారత రాజ్యంగం అమల్లోకి వచ్చి రేపటితో 75 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా ఆయన పార్లమెంట్ భవన్ ముందు సభలో సభ్యులు వ్యవహరించాల్సిన తీరుపై నేడు మాట్లాడారు.రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళ్లు పూర్తయిందని ప్రధాని గుర్తు చేసారు. పార్లమెంటులో రాజ్యాంగ అమలు ఉత్సవాలు ఐక్యంగా నిర్వహించుకోవాలని ఆకాంక్షించారు. సమావేశాల్లో సాను కూల చర్చలు జరగాలని కోరుకుంటున్నానని చెప్పారు. పార్లమెంటులో వీలైనంత ఎక్కువమంది సభ్యులు చర్చల్లో పాల్గొనాలని సూచించారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సభలో అర్ధవం తమైన చర్చలు జరగాలని ఆకాంక్షించారు. కొందరు స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం పని చేస్తున్నారని ప్రధాని మండిపడ్డారు. విపక్ష

మిగతా 2లో

## శీతాకాల సమావేశాల తొలి రోజే రచ్చ

- ఇరు సభలు 27వ తేదీకి వాయిదా
- అదాని అంశంపై చర్చకు విపక్షాలు పట్టు
- లోక్ సభ, రాజ్య సభలోనూ గందరగోళం
- అధికార, విపక్ష సభ్యుల నినాదాలతో మోత
- ఇరు సభలు 27వ తేదీకి వాయిదా



ఢిల్లీ : న్యూఢిల్లీ -పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ప్రారంభమైన మొదటి రోజే విపక్ష సభ్యుల నినాదాలతో ఉభయ సభలు దద్దరిల్లాయి. అదానీ వ్యవహారంపై చర్చకు ప్రతిపక్ష ఎంపీలు పట్టుబడటంతో రాజ్యసభ చైర్మన్ జగదీప్ ధన్‌కర్ సభను ఎల్లుండికి వాయిదా వేశారు. అటు లోక్ సభను కూడా అదానీ వ్యవహారం కుదిపేసింది. విపక్ష సభ్యుల నినాదాలతో హెూరెత్తడంతో లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా సమావేశాల్ని ఈ నెల 27కు వాయిదా వేశారు.

అదానీ వ్యవహారం రాజ్యసభను కుదిపేసింది. శీతాకాల సమావేశాల తొలిరోజే అదానీ అంశంపై చర్చ జరపాలని విపక్ష పార్టీలకు చెందిన ఎంపీలు పట్టుబట్టారు. సమావేశాలను ప్రారంభించిన గంటలోనే ఎంపీల నినాదాలతో ఉభయసభల్లో గందరగోళం నెలకొంది. ఏఐసీసీ ప్రెసిడెంట్, సీనియర్ రాజ్యసభ సభ్యుడు మల్లికార్జున్ ఖర్గే రాజ్యసభలో అదానీ ఇష్యూపై చర్చ మొదలుపెట్టాలని కోరారు. అందుకు రాజ్యసభ చైర్మన్ అంగీకరించకపోవడంతో సభలో సభ్యులు నినాదాలు చేశారు. దీంతో నిమిషాల వ్యవధిలోనే మధ్యాహ్నం 12 గంటలకు సభ వాయిదాపడింది. తిరిగి ప్రారంభమైన తర్వాత కూడా నినాదాలు కొనసాగడంతో దీంతో సభను ఎల్లుండి కు వాయిదా వేశారు. అటు లోక్ సభలోనూ ఇదే అంశంపై రచ్చ రచ్చైంది. వేల కోట్ల కుంభకోణానికి

మిగతా 2లో

## 28 సార్లు అక్కడికి పోయినవ్.. 28 రూపాయలు కూడా తీసుకురాలేదు


### - కెటిఆర్



హైదరాబాద్ : ఢిల్లీ పర్యటనకు వెళ్లే ముందు సిఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ తీవ్ర విమర్శలు గుప్పించారు. పెండ్లికి పోతున్నవో.. పేరంటానికి పోతున్నావో.. సావుకు పోతున్నావో.. తెలంగాణ పౌరులుగా 28 సార్లు పోయినవ్.. 28 రూపాయలు కూడా తీసుకురాలేదు.. ఏం చేస్తున్నారు..? అని అడగడం తమ బాధ్యత అని పేర్కొన్నారు. రాజ్యాంగబద్ధంగా మినహా ఈ ఏడాదిలో అదనంగా కేంద్రం నుండి ఒక్క రూపాయి

మిగతా 2లో

## బ్యాలట్ పేపర్లతో మళ్లీ ఎన్నికలు జరపాలి : సంజయ్‌రౌత్




హైదరాబాద్ : ఎలెక్ట్రానిక్ ఓటింగ్ మిషన్లలో(ఇవిఎం) అక్రమాలు జరిగిన కారణంగా బ్యాలట్ పేపర్లను ఉపయోగించి మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలను మళ్లీ నిర్వహించాలని శివసేన(యుబిటి) ఎంపి సంజయ్ రౌత్ డిమాండ్ చేశారు. సోమవారం నాడిక్కడ ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇవిఎంల పనితీరుపై అనకు ఫిర్యాదులు వచ్చాయని అన్నారు. ఇటీవల జరిగిన ఎన్నికల నిష్పాక్షితకపై ఆయన అనుమానాలు లేవనెత్తారు. మహారాష్ట్ర అసెంబ్లీలోని 288 స్థానాలలో 230 స్థానాలను బిజెపి నేతృత్వంలోని మహాయుతి గెలుచుకోగా ప్రతిపక్ష మహా వికాస్ అఘాడి కేవలం 46 సీట్లను మాత్రమే దక్కించుకుంది. ఎంవిఎలో భాగస్వామ్య పక్షమైన

మిగతా 2లో

## ఎస్సీ ఎస్టీలకు సౌర విద్యుత్

### - చంద్రబాబు



పాడేరు, (ఏఎస్ఆర్ జిల్లా ) : షెడ్యూలు కులాలు, షెడ్యూలు తెగల లబ్దిదారులకు సౌర విద్యుత్తు అందించడానికి అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్లు, ఐటిడి ఏ పి ఓలు, గిరిజన సంక్షేమ శాఖ ఉన్నతాధికారులు, ఎపి ఇపిడిసి ఎల్ అధికారులతో అమరావతి నుండి సోమవారం సోలార్ విద్యుత్తు సౌకర్యం, రాయితీలు పై వీడియో కాన్ఫరెన్స్

మిగతా 2లో



## గ్రేటర్ హౌసింగ్ సొసైటీలకు సుప్రీం షాక్..

2లో

- భూ కేటాయింపులు చెల్లవంటూ తీర్పు
- భూ కేటాయింపులు చెల్లవంటూ తీర్పు
- గ్రేటర్‌లో అధికారులు, ప్రజా ప్రతినిధులు, జర్నలిస్టులకు భూములు
- సొసైటీల పేరుతో భూములు దారాదత్తం చెల్లదన్న సుప్రీం కోర్టు
- సొసైటీలు ఇప్పటి వరకు చెల్లించిన సొమ్ము రిఫండ్ ఇవ్వాలని ఆదేశం

## ప్రాంతీయ పార్టీలతోనే బిసిలకు న్యాయం..


### - ఎమ్మెల్సీ కవిత

- బిజెపి కులగణనకు వ్యతిరేకి
- ఒక నెలలో బిసి కుల గణన సాధ్యమా
- బిసి డెడికేటెడ్ కమిషన్ బుసాని తో నివేదిక ఇచ్చిన ఎమ్మెల్సీ కవిత
- కామారెడ్డి డిక్లరేషన్ కాంగ్రెస్ అమలు చేయాల్సిందే

2



## శరవేగంగా మహాకుంభమేళా ఏర్పాట్లు.. పోలీసులకు ప్రత్యేక శిక్షణ..



2లో

## 11 మంది ముస్లింలతో.. ఏకైక హిందూ అభ్యర్థి పోటీ.. గెలిచింది ఎవరో తెలుసా..?

### సానుకూలంగా చర్చించుకుందాం

# సహకరించండి

పార్టీలు ప్రజలఆకాంక్షకు అనుగుణంగా నడుచుకోవడం లేదని అందుకే పదే పదే తిరస్కరించబడుతున్నారని విమర్శించారు. పిడికెడు మంది సభ్యులు చర్చ జరగకుండా సభలో అడ్డుకుంటున్నారని.. అలాంటి సంస్కృతి మారాలన్నారు. సభలో సరైన చర్చ జరగాలని సభ్యులను ప్రధాని వేడుకున్నారు.మన పార్లమెంట్ నుంచి ప్రజలకు సరైన సందేశం వెళ్లాలని కోరారు. అన్నీ పార్టీల్లోనూ కొత్త సభ్యులు ఉన్నారని..వారికి సభలో మాట్లాడే అవకాశం రావాలని మోదీ కోరారు.

# అదానీ డబ్బు తెలంగాణకు వద్దు..

పేలుతున్నారని మండిపడ్డారు. కేంద్రం వద్ద ఎన్నో ప్రాజెక్టులు పెండింగ్‌లో ఉన్నాయని గుర్తు చేశారు. కేంద్రమంత్రులను, ప్రధాని మోదీని కలవడానికి వెళుతున్నామని చెప్పారు. ఈ రోజు లోక్‌సభ స్పీకర్ కుమార్తె పెళ్లి కార్యక్రమంలో పాల్గొనడానికి వెళుతున్నట్టు చెప్పారు. పెట్టుబడులపై బీఆర్ఎస్ విధానం ప్రకటించాలన్నారు. అదానీకి వంగివంగి నమస్కారాలు పెట్టింది మాజీ సీఎం కేసీఆర్ కాదా అని ప్రశ్నించారు. మీడియా సమావేశంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ బాబు, ఉత్తమ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### శీతాకాల సమావేశాల

# తొలి రోజే రచ్చ

పాల్పడిన అదానీ అంశంపై చర్చించాల్సిందేనంటూ లోక్ సభలో ప్రతిపక్ష పార్టీల సభ్యులు పట్టుబట్టారు. పదే పదే స్పీకర్ ముందు నినాదాలు చేయడంతో స్పీకర్ ఓం బిర్లా లోక్ సభ సమావేశాల్ని ఎల్లుండికి వాయిదా వేశారు.

**మళ్లీ ఎల్లుండే..** పార్లమెంట్ సమావేశాల్ని సజావుగా సాగేందుకు సహకరించాలని ప్రధాని మోదీ ముందుగా చెప్పినప్పటికి విపక్షాలు ప్రభుత్వాన్ని నిలదీయడానికే పట్టుబట్టాయి. దీంతో ఉభయసభలు ప్రారంభమైన గంటలోపే వాయిదా పడ్డాయి.

# ఎస్సీ ఎస్టీలకు సౌర విద్యుత్ - చంద్రబాబు

నిర్వహించారు. ఈ సందర్భంగా సీ ఎం మాట్లాడుతూ 200 యూనిట్లు లోపు వినియోగిస్తున్న లబ్ధిదారులకు ఉచితంగా విద్యుత్తును అందిస్తున్నామన్నారు. సౌర విద్యుత్తు ఏర్పాటు చేసుకోవడానికి ఆసక్తి చూపించే లబ్ధిదారులకు రాయితీలు అందిస్తామన్నారు. లబ్ధిదారులకు ఇంటి పైకప్పుపై సోలార్ ప్లేటులు ఏర్పాటు చేయడానికి అవసరమై స్థలం ఉండాలన్నారు. 1 కిలో వాట్ సౌర విద్యుత్తు ఏర్పాటు చేయడానికి రూ.50 వేలు ఖర్చవుతుందని రూ.30 రాయితీ అందిస్తామని రూ.20 వేలు చెల్లించాలని అన్నారు. 2 కిలో వాట్ల సోలార్ కు రూ.60 వేలు రాయితీ, రూ.40 వేలు లబ్ధిదారుని వాటాగా చెల్లించవలసి ఉంటుందన్నారు. 3 కిలో వాట్ల పై బడిన సోలార్ విద్యుత్తు ఏర్పాటు చేసుకునే వారికి రూ.78 రాయితీ ఇస్తామని రూ.1లక్ష 45 వేలు లబ్ధిదారుడు చెల్లించాలన్నారు. ఈ సమావేశం లో జిల్లా కలెక్టర్ ఏ. ఎస్. దినేష్ కుమార్, ఐటిడిఏ పి ఓ వి. అభిషేక్, ఎపిఇపిడి సి ఎల్ ఎస్. ఇ. జి. ఎన్. ప్రసాద్, డి. ఇ. ఇ డి. భాస్కర రావు తదితరులు పాల్గొన్నారు

# 28 సార్లు అక్కడికి పోయినవ్..

# 28 రూపాయలు కూడా తీసుకురాలేదు : కెటిఆర్

తెచ్చింది లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**ఫైవ్ స్టార్ హెూటల్లో కాళ్లు పట్టుకున్నదెవరో..** ఇడి దాడుల నుండి తప్పించుకోవడానికి ఫైవ్ స్టార్ హెూటల్లో చీకట్లో కాళ్లు పట్టుకున్నదెవరో..?..ఇడి చేసిన దాడులు కనీసం బయటకు ప్రకటించకుండా ఎవరి కాళ్ళు పట్టుకుని తప్పించుకున్నారో..? అని సిఎం రేవంత్‌రెడ్డిని ఉద్దేశిస్తూ కెటిఆర్ ప్రశ్నల వర్షం కురిపించారు. మీ బడెబాయ్, చోటే మియాల వ్యవహారం ఎవరికి తెలుసు పిట్టలదొరా అంటూ సెటైర్లు వేశారు. పోరాటం.. మా తెలంగాణ రక్తంలో ఉంది.. మేము నీలా ఎన్నడూ ఢిల్లీ గులాములం కాదు అంటూ ట్వీట్ చేశారు. పదవుల కోసం పెదవులు మూసుకున్న చరిత్ర నీది..కొట్లాడి తెచ్చిన తెలంగాణను తెర్లు చేయాలని ప్రయత్నించి పట్టుబడిన ఓటుకునోటు చరిత్ర నీది అని రేవంత్‌రెడ్డిని ఉద్దేశిస్తూ వ్యాఖ్యానించారు. కానీ, మా జెండా, మా ఎజెండా ఎన్నటికీ తెలంగాణ అభివృద్ధి అంటూ కెటిఆర్ ట్వీట్ చేశారు.

# బ్యాలట్ పేపర్లతో మళ్లీ ఎన్నికలు జరపాలి: సంజయ్ రౌత్

శివసేన(యుబిటి) పోటీ చేసిన 95 స్థానాలలో 20 సీట్లను మాత్రమే గెలుచుకుంది. ఇవిఎంల పనితీరుపై దాదాపు 450 ఫిర్యాదులు వచ్చాయని, పదేపదే అభ్యంతరాలు వ్యక్తం చేసినప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోలేదని సంజయ్ రౌత్ ఆరోపించారు. ఈ ఎన్నికలను నిజాయితీగా నిర్వహించారని ఎలా చెప్పగలమని ఆయన ప్రశ్నించారు. ఈ కారణంగా ఎన్నికల ఫలితాలను పక్కనపెట్టి బ్యాలట్ పత్రాలను ఉపయోగించడం ద్వారా మళ్లీ ఎన్నికలు నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. ఇవిఎంల అక్రమాలకు సంబంధించి కొన్ని ఉదాహరణలను వివరిస్తూ నాసిక్‌లో ఒక అభ్యర్థికి ఆయన కుటుంబానికి చెందిన ఓట్లే 65 ఉండగా కేవలం నాలుగు ఓట్లు మాత్రమే లభించాయని, డాంబివిలీలో ఇవిఎంలో పడిన ఓట్లలో తేడా ఉన్నప్పటికీ తప్పును గుర్తించడానికి అధికారులు నిరాకరించారని ఆయన చెప్పారు. కొందరు అభ్యర్థులు భారీ మెజారిటీతో గెలుపొందడం పట్ల కూడా ఆయన అనుమానం వ్యక్తం చేశారు. లక్షన్నరకు పైగా ఓట్లు సాధించేంత ఘనకార్యాలు వారేం చేశారని ఆయన ప్రశ్నించారు. ఇటీవల పార్టీలు మారిన నాయకులు కూడా ఎమ్మెల్యేలుగా గెలుపొందారని, ఇవి అనుమానాలకు దారితీస్తోందని రౌత్ చెప్పారు. మొట్టమొదటిసారి శరద్ పవార్ లాంటి సీనియర్ నాయకుడు సైతం ఇవిఎంలపై అనుమానాలు వ్యక్తం చేశారని, దీన్ని విస్మరించకూడదని ఆయన అన్నారు. ఎన్నికలలో ఎంవిఎ కూటమి వైఫల్యానికి ఏ ఒక్క వ్యక్తిని నిందించలేమని ఆయన స్పష్టం చేశారు.

ఐక్య ఎంవిఎ కూటమిగా తాము ఎన్నికల్లో పోరాడామని, మహారాష్ట్రలో అమిత గౌరవాన్ని పొందే శరద్ పవార్ లాంటి నాయకుడు సైతం ఓటమిని చవిచూశారని ఆయన అన్నారు. వీటన్నిటినీ పరిగణనలోకి తీసుకుని ఓటమి వెనుక ఉన్న కారణాలను అధ్యయనం చేయాల్సి ఉంటుందని ఆయన చెప్పారు.

ఇవిఎంల అక్రమాలు, వ్యవస్థ దుర్వినియోగం, రాజ్యాంగ వ్యతిరేక విధానాలు వంటివి ప్రధాన కారణాలని ఆయన ఆరోపించారు. సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్ పరిష్కరించని న్యాయపరమైన నిర్ణయాలు కూడా తమ ఓటమికి కారణంగా ఆయన ఆరోపించారు.

# ప్రాంతీయ పార్టీలతోనే బిసిలకు న్యాయం.. ఎమ్మెల్సీ కవిత

హైదరాబాద్–రాజ్యాంగం ప్రకారం బీసీలకు హక్కులు కల్పించలేదని, ప్రాంతీయ పార్టీలు అధికారంలోకి వచ్చాక బీసీలకు న్యాయం జరిగిందని తెలిపారు జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత. బీసీలకు రాజకీయంగా, ఆర్థికంగా ప్రాంతీయ పార్టీలతోనే జరిగిందన్నారు. బీసీ సంఘాలు, యునైటెడ్ ఫులే ఫ్రంట్, తెలంగాణ జాగృతి నాయకులతో కలిసి కవిత డెడికేటెడ్ కమిషన్ బుసాని వెంకటేశ్వరరావుకు 35 పేజీల 'బీసీల సమగ్ర అధ్యయన నివేదిక' అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. బీజేపీ కులగణనకు వ్యతిరేకంగా సుప్రీంకోర్టులో చెప్పిందని, బీజేపీ డీఎన్ఏలో బీసీ, ఎస్సీ, ఎస్టీలకు వ్యతిరేకంగా ఉందని విమర్శించారు. అదేవిధంగా బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని, బీసీలకు హామీ ఇచ్చిన విధంగా కాంగ్రెస్ పార్టీ.. కామారెడ్డి డిక్లరేషన్‌ను అమలు చేయాలని డిమాండ్ చేశారు.

**కులగణనకు చట్టబద్ధత ఉందా..**

కులగణనకు చట్టబద్ధత ఉందోలేదో రాష్ట్ర ప్రభుత్వం చెప్పాలని కవిత డిమాండ్ చేశారు. కులగణకు బీజేపీ వ్యతిరేకమని విమర్శించారు. కులగణన చేపట్టబోమని బీజేపీ సుప్రీంకోర్టుకు అఫిడవిట్ ఇచ్చిందని గుర్తు చేశారు. బీజేపీ ద్వంద వైఖరిని బీసీలు ఖండించాలన్నారు. కేసీఆర్ నాయకత్వంలోని గత ప్రభుత్వం బీసీలకు ఎంతో న్యాయం చేసిందన్నారు.

**ఒక నెలలోనే నివేదిక ఎలా..**

11 నెలల పాటు బీసీ డెడికేటెడ్ కమిషన్ ఏర్పాటు చేయలేదని, నెల రోజుల్లో డెడికేటెడ్ కమిషన్ రిపోర్ట్ ఎలా ఇస్తుందని ప్రశ్నించారు. కులగణన కోర్టుల్లో నిలబడుతుందా లేదా అనేది ప్రభుత్వం చెప్పాలన్నారు కవిత. బీసీల అనుమానాలను కాంగ్రెస్ ప్రభుత్వం నివృత్తి చేయాలని సూచించారు. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో అనేక చోట్ల ఇంటికి కుల గణన స్టిక్కర్లు అంటించలేదని తెలిపారు. డెడికేటెడ్ కమీషన్ ఇండిపెండెంట్‌గా పని చేయాలన్నారు. కమిషన్ రిపోర్ట్ రాజకీయ రిజర్వేషన్లకు పరిమితం కాకూడదని, ఇతర బీసీ అంశాలపై నివేదిక ఇవ్వాలన్నారు. మహిళా రిజర్వేషన్ల కోసం పోరాటం చేసినట్లు బీసీల కోసం పోరాటం చేస్తామని హెచ్చరించారు.

### శరవేగంగా మహాకుంభమేళా ఏర్పాట్లు..

# పోలీసులకు ప్రత్యేక శిక్షణ..

త్రివేణీసంగమం ప్రయాగ్ రాజ్ లో మహా కుంభమేళా నిర్వహణకు అంగరంగ వైభవంగా ఏర్పాట్లు చేస్తున్నారు. వచ్చే ఏడాదిలో ఈ మహాకుంభ మేళాను నిర్వహించనున్నారు. దేశ విదేశాల నుంచి భారీ సంఖ్యలో ప్రయాగ్ రాజ్ కు పర్యాటకులు రానున్న నేపథ్యంలో భద్రతను కట్టుదిట్టం చేస్తున్నారు. ఈ మహా కుంభమేళాలో మోహరించే పోలీసులకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. అంతేకాదు మాంసాహారం, మద్యానికి దూరంగా ఉంటూ మంచిగా ప్రవర్తించాలని సూచించారు.

12 సంవత్సరాల తర్వాత ప్రయాగ్‌రాజ్‌లో 13 జనవరి 2025న పుష్య మాసంలో పౌర్ణమి రోజున మహా కుంభమేళా ప్రారంభమవుతుంది. ఇలాంటి పరిస్థితుల్లో ప్రపంచంలోనే అతిపెద్ద సంగమం.. మత విశ్వాసానికి కేంద్రం అయిన మహా కుంభమేళాలో మోహరించిన పోలీసులకు అనేక రకాల శిక్షణలు ఇస్తున్నారు. ఈ పోలీసు సిబ్బంది ఆహారపు అలవాట్లు, భక్తుల పట్ల ప్రవర్తన.. పరిసరాలపై నిఘా వంటి అనేక అంశాలపై పరేడ్ గ్రౌండ్‌లో క్రమ శిక్షణ ఇస్తున్నారు.

కుంభమేళాకు వచ్చే భక్తుల మనోభావాలను గుర్తెరిగి తగు జాగ్రత్తలు తీసుకుని ప్రవర్తించాలని.. పోలీసులకు శిక్షణ కార్యక్రమ ఇన్‌ఛార్జ్ అతుల్ సింగ్ చెప్పారు. అంతేకాదు పోలీసులకు 21 రోజుల శిక్షణ మాడ్యూల్‌ను రూపొందించారు. ఈ మాడ్యూల్ కింద 700 మంది పోలీసులతో కూడిన బ్యాచ్‌లకు శిక్షణ ఇస్తున్నారు. ఇప్పటివరకు 1,500 మంది పోలీసులకు శిక్షణ పూర్తయిందని శిక్షణ కార్యక్రమ ఇన్‌చార్జి అతుల్ సింగ్ చెప్పారు. అంతేకాదు మొత్తం 40 వేల మంది పోలీసులకు శిక్షణ ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. మహా కుంభమేళాలో 'విశ్వాసానికి సేవకులు'గా పనిచేసేందుకు పోలీసులను ప్రోత్సహిస్తున్నారని ఎస్ఎస్పీ కుంభ్ రాజేష్ ద్వివేది చెప్పారు. బందోబస్తుతో పాటు యాత్రికులకు సంతోష కరమైన వాతావరణం కల్పించడంపై పోలీసులు దృష్టి సారిస్తారు. పోలీసు మెస్ ఈ మహా కుంభమేళా జరిగే సమయంలో ఆహారం పూర్తిగా శాఖాహారంగా మారుతోంది. ఉద్యోగులందరూ భక్తుల విశ్వాసాన్ని గౌరవిస్తూ పని చేయాలని ఆదేశించారు. దీంతోపాటు మద్యానికి దూరం పాటించాలని ఆదేశాలు జారీ చేశారు.

జాతరలో భద్రతా ఏర్పాట్లతో పాటు మోహరించిన పోలీసుల తీరుపై కూడా ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. మర్యాదలు, సత్ప్రవర్తనపై పోలీసు సిబ్బందికి శిక్షణ ఇస్తున్నారు. ఈ శిక్షణను పోలీసులు కూడా సీరియస్‌గా తీసుకుంటున్నారు. మహెూబా హెడ్ కానిస్టేబుల్ వినోద్ కుమార్ సింగ్ మాట్లాడుతూ.. మేము ఇక్కడకు పోలీసులుగా డ్యూటీ చేయడానికి కాదు, సేవ చేయడానికి వచ్చామని, ఈ సేవ స్ఫూర్తితో కుంభమేళా జరిగే ప్రాంతానికి చేరుకునే ప్రతి ఒక్క పర్యాటకుడు, భక్తుడితో పోలీసులు స్నేహపూర్వకంగా ప్రవర్తించాలని.. అదే విధంగా వారు కూడా పోలీసుల పట్ల ప్రవర్తించాలని చెప్పారు. అలీగఢ్ నుంచి వచ్చిన హెడ్‌కానిస్టేబుల్ శివబరన్ మాట్లాడుతూ.. ఇక్కడ డ్యూటీ చేయడం ఓ కలలా ఉందని.. అందరం ఉత్కంఠగా ఉన్నామని, ఇక్కడ డ్యూటీ చేయడంతో పాటు పుణ్యం కూడా ఆర్జిస్తున్నామని చెప్పారు.

# గ్రేటర్ హౌసింగ్ సొసైటీలకు సుప్రీం షాక్..

**హైదరాబాద్ :** హైదరాబాద్ అధికారులు, ప్రజా ప్రతినిధులు, జర్నలిస్టు సొసైటీలకు గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ప్రభుత్వాలు భూములు కేటాయించిన విషయం తెలిసిందే. అయితే, తాజాగా ఆ భూ కేటాయింపులను సుప్రీంకోర్టు రద్దు చేసింది. ఈ మేరకు సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని ధర్మాసనం తీర్పునిచ్చింది. కాగా, జీహెచ్ఎంసీ పరిధిలో హౌసింగ్ సొసైటీలకు ప్రభుత్వాలు భూ కేటాయింపులు చేయడాన్ని సవాల్ చేస్తూ రావు బీ చెలికాని సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. తాజాగా పిటిషన్‌పై విచారణ జరిపిన సుప్రీంకోర్టు భూ కేటాయింపులను రద్దు చేస్తూ తుది తీర్పును వెల్లడించింది. అంతే కాకుండా సొసైటీలు భూములు కోసం ఇప్పటి వరకు చెల్లించిన సొమ్మును వాటిని తిరిగి చెల్లించాలని ఆదేశించింది.కాగా, ఇటీవల జవహర్ లాల్ నెహ్రూ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీలో సభ్యులకు రేవంత్ రెడ్డి సర్కార్ ఇళ్ల స్థలాలు కేటాయించిన సంగతి తెలిసిందే. సెప్టెంబర్ 8న హైదరాబాద్ రవీంద్ర భారతిలో ఇళ్ల స్థలాల కేటాయింపు పత్రాలను సీఎం అందజేశారు. అయితే తాజాగా వెలువడిన సుప్రీంకోర్టు తీర్పుతో హౌసింగ్ సొసైటీలు పొందిన ఈ భూముల విషయమై సందిగ్ధత నెలకొంది.

# 11 మంది ముస్లింలతో.. ఏకైక హిందూ అభ్యర్థి పోటీ.. గెలిచింది ఎవరో తెలుసా..?



కుందర్కి ఉప ఎన్నికలో 11 మంది ముస్లిం అభ్యర్థులలో బీజేపీ తరుపున ఒక్కడే హిందూ అభ్యర్థిని నిలబెట్టింది. అదే సమయంలో, ఎస్పీ తన అభ్యర్థిగా సుమారు 40 సంవత్సరాల రాజకీయ అనుభవం కలిగిన హాజీ మహ్మద్ రిజ్వాన్‌కు బరిలోకి దింపింది%ఉత్తరప్రదేశ్ లోని మొరాదాబాద్ జిల్లా కుందార్కి అసెంబ్లీ స్థానానికి జరిగిన ఉప ఎన్నికల్లో భారీ ఉత్కంఠ నెలకొంది. ముస్లింల ప్రాబల్యం ఉన్న కుందర్కిలో ఏకైక హిందూ అభ్యర్థి భారీ ఆధిక్యం సాధించారు. ఇక్కడ బీజేపీ అభ్యర్థి రాంవీర్ ఠాకూర్ 50 వేలకు పైగా ఓట్ల ఆధిక్యంలో ఉన్నారు.

అదే సమయంలో సమాజ్ వాదీ పార్టీ బలపర్చిన బలమైన నాయకుడు హాజీ మహ్మద్ రిజ్వాన్ 12 గంటల వరకు కేవలం 7 వేల ఓట్లు మాత్రమే సాధించగలిగారు. ప్రస్తుతం కొనసాగుతున్న ట్రెండ్స్ ప్రకారం కుందర్కి నుంచి బీజేపీ అభ్యర్థి రాంవీర్ ఠాకూర్ విజయం దాదాపు ఖాయమని భావిస్తున్నారు.కుందర్కి ఉప ఎన్నికలో 11 మంది ముస్లిం అభ్యర్థులలో బీజేపీ తరుపున ఒక్కడే హిందూ అభ్యర్థిని నిలబెట్టింది. అదే సమయంలో, ఎస్పీ తన అభ్యర్థిగా సుమారు 40 సంవత్సరాల రాజకీయ అనుభవం కలిగిన హాజీ మహ్మద్ రిజ్వాన్‌కు బరిలోకి దింపింది. 2002లో కుందర్కి స్థానం నుంచి తొలిసారి ఎన్నికల్లో గెలుపొందారు. అయితే 2007లో బీఎస్పీకి చెందిన హాజీ అక్బర్ చేతిలో ఓడిపోయారు. కానీ 2012, 2017లో పునరాగమనం చేసి కుందర్కి సీటును వరుసగా రెండుసార్లు గెలుచుకున్నారు. ఈ కి కంచుకోటగా పరిగణిస్తారు. అయితే ఈసారి సమాజ్ వాదీ పార్టీ బలమైన కోటను %దీబీూ% బద్దలు కొట్టింది.

ఇది అఖిలేష్ యాదవ్‌కు పీడకల లాంటిదే అంటున్నారు రాజకీయ విశ్లేషకులు.ఇప్పటి వరకు అందుతున్న ఫలితాలు చూస్తుంటే, కుందర్కిలో ముస్లిం ఓట్లను చీల్చడం వల్ల బీజేపీకి లాభం వచ్చిందా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

అంతేకాకుండా, యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ దూకుడు ప్రచారం కూడా పార్టీకి లాభించింది. రామ్‌వీర్ ఠాకూర్ స్వయంగా ముస్లిం ఓటర్లలో చేరిపోవడానికి అన్ని ప్రయత్నాలు చేస్తున్నారు. బీజేపీ ముస్లిం విభాగం, ముస్లిం నేతలు కుందర్కిలో క్యాంపులు వేసి ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. అదే సమయంలో, సమాజ్‌వాదీ పార్టీ అభ్యర్థిపై అధికార వ్యతిరేకత కూడా కనిపించింది. స్థానిక నేతల్లో కూడా వర్గపోరు చర్చ జరుగుతోంది.కుందర్కి ఉప ఎన్నికలో బీజేపీ నుంచి రాంవీర్ ఠాకూర్, బీఎస్పీ నుంచి రఫ్తుల్లా జాన్, ఏఐఎంఐఎం నుంచి హాఫీజ్ వారిస్, ఆజాద్ సమాజ్ పార్టీ నుంచి చాంద్ బాబు బరిలో నిలిచారు. కాగా, ఎస్పీకి చెందిన హాజీ మహ్మద్ రిజ్వాన్ బలమైన అభ్యర్థిగా అందరు భావించారు. అయితే ఇది ఫలితాల్లో కనిపించలేదు.

ఈసారి ఉత్తరప్రదేశ్ ఉప ఎన్నికల్లో కుందర్కి నియోజకవర్గంలో అత్యధిక ఓటింగ్ నమోదు కావడం విశేషం. ఉప ఎన్నికల్లో ఇక్కడ 57.7% ఓటింగ్ నమోదైంది. ఈ స్థానంలో 60% పైగా ముస్లిం ఓటర్లు ఉన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో అత్యధికంగా ముస్లిం ఓటర్లు ఉన్న సీటు, అత్యధికంగా ఓటింగ్ జరిగిన సీటు, ముస్లిం నేతకు ఎస్పీ టికెట్ ఇచ్చిన సీటు. 1993 నుంచి ఎన్నికల్లో బీజేపీ గెలవలేని సీటు. ఆ సీటుపై ఇంత పెద్ద దుమారం రేగడం విపక్షాలను ఆశ్చర్యానికి గురిచేస్తోంది.కుందర్కి ఫలితాలపై ఎస్పీ అభ్యర్థి హాజీ రిజ్వాన్ స్పందించారు. ఎన్నికల్లో అవకతవకలు జరిగాయన్నారు. ఓటింగ్‌కు కూడా అనుమతించని ప్రభుత్వం ఇప్పుడు ఓట్ల లెక్కింపునకు సిద్ధంగా ఉండాలా? ఈ ప్రభుత్వంలో మైనారిటీలకు భద్రత లేదు. కుందర్కిలో మళ్లీ ఎన్నికలు నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. యూపీ పోలీసులపై నమ్మకం లేదని ధ్వజమెత్తారు.

### మహారాష్ట్రలో కాంగ్రెస్ ఘోర పరాజయానికి

# ఆ ఐదుగురు కారణమా..?



కాంగ్రెస్ పెద్ద నాయకులు మహారాష్ట్ర ఎన్నికల్లో దూకుడుగా ప్రచారం చేయడం గానీ, వ్యూహాలు పన్నేందుకు మహారాష్ట్రలో ఉండడం గానీ కనిపించలేదు.మహారాష్ట్ర ఎన్నికల చరిత్రలో తొలిసారిగా కాంగ్రెస్ పార్టీ కేవలం 16 సీట్లు మాత్రమే గెలుచుకుంది. ఘోర పరాజయం తర్వాత ఆ పార్టీ ఈవీఎంలపై ఆరోపణలు చేసింది. ఈవీఎంల డేటా వల్లే ఎన్నికల్లో ఓడిపోయామని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేష్ అన్నారు. జైరాం ప్రకటనతో పాటు మహారాష్ట్రలో కాంగ్రెస్ ఓటమికి కారణాలేవైనా కావొచ్చు కానీ.. ఆ ఓటమికి ప్రధానంగా ఐదుగురు నేతలే కారణమంటున్నారు పార్టీ వర్గాలు. లోక్‌సభలో అద్భుతమైన పనితీరు కనబరిచిన తర్వాత గెలుపు బాధ్యతను ఈ ఐదుగురు కాంగ్రెస్ నేతల భుజస్కంధాలపై వేసుకున్నారు. అయితే దానిని విజయవంతం చేయడంలో ఈ నేతలు విఫలమయ్యారని చెబుతున్నారు.మొదటిగా వినిపిస్తున్న పేరు కేసీ వేణుగోపాల్. కేసీ వేణుగోపాల్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి. అధ్యక్షులు తర్వాత కాంగ్రెస్‌లో ఈ పదవి అత్యంత కీలకమైనదిగా పరిగణిస్తారు. హర్యానాలో ఓటమి తర్వాత కేసీ వేణుగోపాల్ స్వయంగా మహారాష్ట్రకు డిప్యుటేషన్‌పై వచ్చారు. అతను ఇక్కడ పెద్ద నాయకుల సైన్యాన్ని రంగంలోకి దించారు. కానీ అవన్నీ ఇక్కడ ఫలించలేదు. కూటమి పార్టీలతో సమన్వయం చేయాల్సిన బాధ్యత కేసీ వేణుగోపాల్‌దే. అయినా సీట్ల పంపకం నుంచి ఓటింగ్ వరకు కాంగ్రెస్‌లో సమన్వయం కొరవడింది. సీట్ల పంపకాల సమయంలో నానా పటోలే, సంజయ్ రౌత్ మధ్య పోరు చర్చనీయాంశమైంది.

ఎన్నికల సందర్భంగా మాజీ హెూం మంత్రి సుశీల్ కుమార్ షిండే షోలాపూర్ సౌత్ స్థానంలో శివసేన (యుబిటి) స్థానంలో స్వతంత్ర అభ్యర్థిగా బహిరంగంగా ప్రకటించుకున్నారు. ఈ డ్యామేజ్‌ను కేసీ వేణుగోపాల్ కంట్రోల్ చేయలేకపోయారు. అలాగే షిండేపై ఎలాంటి చర్య తీసుకోలేదన్న అపవాదు మూటకట్టుకున్నారు. సుశీల్ కుమార్ షిండే కుమార్తె ప్రణితి షిండే ప్రస్తుతం షోలాపూర్ స్థానం నుంచి కాంగ్రెస్ ఎంపీగా ఉన్నారు.అసెంబ్లీ ఎన్నికలకు ముందు కేరళకు చెందిన శక్తివంతమైన నేత రమేష్ చెన్నితాలను కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్‌గా నియమించింది. వ్యూహం సిద్ధం చేయడం, సమన్వయం చేయడం, క్యాడర్‌ను బలోపేతం చేయడం ఇన్‌ఛార్జ్‌ల పని. ఈ మూడు పనులను చెన్నితలా సరిగ్గా చేయలేకపోయారన్న వాదనలు వినిపిస్తున్నాయి. విదర్భ కాంగ్రెస్‌కు బలమైన కోటగా పరిగణిస్తారు. అక్కడ కూడా పార్టీ ఘోరంగా ఓడిపోయింది. ముంబై, ఉత్తర మహారాష్ట్రలో కూడా కాంగ్రెస్ వెనుకబడింది. ముంబైలో చెన్నితాల స్థిరంగా ఉన్నారు. కానీ సరైన ఇన్‌పుట్‌లను సమన్వయం చేయడంలో, సేకరించడంలో విఫలమయ్యారు.మహారాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు నానా పటోలే ఎన్నికలకు ముందు ముఖ్యమంత్రి కోసం ప్రధాన పోటీదారు. పటోల్ కూడా చాలాసార్లు ఈ విషయాన్ని బహిరంగంగా చెప్పారు. సీట్ల పంపకం, టిక్కెట్ల ఎంపికలో పటోలే మంచి పని చేసినా ఫలితాలు ఇవ్వడంలో పటోలే విఫలమయ్యారని తేలింది. పటోలే స్వస్థలమైన భండార్–గోడియాలో, కాంగ్రెస్ ఆరు అసెంబ్లీ స్థానాల్లో ఒకదానిని మాత్రమే గెలుచుకోగలిగింది. పటోలే తన సొంత నియోజకవర్గంలో 208 ఓట్లతో గెలుపొందారు. ఇదొక్కటే కాదు, పటోల్ కంచుకోట అయిన నాగ్‌పూర్‌లో కూడా కాంగ్రెస్ ఇరుక్కుపోయింది. ఇక్కడ 6 స్థానాలకు గానూ కాంగ్రెస్ కేవలం 2 మాత్రమే గెలుచుకుంది. నానా పటోలే మొత్తం ఎన్నికలలో సుమారు 55 ర్యాలీలలో ప్రసంగించారు, అయితే కాంగ్రెస్ పార్టీ ఒకటి రెండు సీట్లు మాత్రమే గెలుచుకోగలిగింది.మధుసూదన్ మిస్త్రీ మహారాష్ట్రలో టిక్కెట్ల పంపిణీ, స్క్రీనింగ్‌కు బాధ్యత వహించారు. మహారాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ 102 మంది అభ్యర్థులను నిలబెట్టగా, ఆ పార్టీకి చెందిన 86 మంది అభ్యర్థులు విజయం సాధించలేకపోయారు. పర్సంటేజీలో చూస్తే కాంగ్రెస్ అభ్యర్థులు 16 శాతం మాత్రమే గెలవగలరు. బాలాసాహెబ్ థోరట్, పృథ్వీరాజ్ చవాన్ వంటి కాంగ్రెస్ హేమా హేమీ నేతలు ఎన్నికల్లో ఓడిపోయారు.కొల్హాపూర్ నార్త్ స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థి ఎన్నికల మధ్య నామినేషన్ ఉపసంహరించుకున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో మధుసూదన్ మిస్త్రీ ఏ ప్రాతిపదికన అభ్యర్థులను ఎంపిక చేశారనే ప్రశ్న తలెత్తుతోంది. క్షేత్రస్థాయిలో రాజకీయ పరిస్థితి గురించి అతనికి తెలియదా? అన్న ప్రశ్న ఉత్పన్నమవుతోంది. మధుసూదన్ మిస్త్రీ గతంలో పలు రాష్ట్రాల్లో స్క్రీనింగ్ కమిటీలకు అధిపతిగా ఉన్నారు. అయితే ఆ రాష్ట్రాల్లోనూ ఆ పార్టీ ఘోర పరాజయాన్ని చవిచూసింది.సునీల్ కానుగోలు కాంగ్రెస్ ఎన్నికల వ్యూహకర్త. బీజేపీ వ్యూహాన్ని అర్థం చేసుకుని కాంగ్రెస్‌కు వ్యూహం సిద్ధం చేయడమే కానుగోలు బాధ్యత. మహారాష్ట్రలో బీజేపీ మైక్రో మేనేజ్‌మెంట్ వ్యూహాన్ని కానుగోలు బృందం అర్థం చేసుకోలేకపోయింది. ఈసారి మధ్యప్రదేశ్ తరహాలో మహారాష్ట్రలోనూ బీజేపీ మైక్రో మేనేజ్‌మెంట్ వ్యూహాన్ని సిద్ధం చేసింది. ఆ పార్టీ చేసిన ఈ వ్యూహం ఫలించి, ఇరుక్కుపోయిన సీట్లను కూడా బీజేపీ గెలుచుకుంది.హర్యానాలో ఓటమి తర్వాత సమీక్ష గురించి మాట్లాడిన కాంగ్రెస్, మహారాష్ట్రలో నెల రోజుల్లోనే కుప్పకూలింది. ఓటమిపై కాంగ్రెస్ హైకమాండ్‌పై కూడా ప్రశ్నలు తలెత్తుతున్నాయి. రాహుల్ గాంధీ, మల్లికార్జున్ ఖర్గే తొలుత ప్రచారానికి దూరంగా ఉన్నారు. చివరికి, పెద్ద నాయకులు ఖచ్చితంగా తమ బలాన్ని ప్రయోగించారు. కానీ ప్రయోజనం లేదు. కాంగ్రెస్ పెద్ద నాయకులు మహారాష్ట్ర ఎన్నికల్లో దూకుడుగా ప్రచారం చేయడం గానీ, వ్యూహాలు పన్నేందుకు మహారాష్ట్రలో ఉండడం గానీ కనిపించలేదు. దీనికి విరుద్ధంగా, అమిత్ షా స్వయంగా మహారాష్ట్రలో బిజెపి వైపు నుండి రాజకీయ చదరంగం ఆడారు. ఇలాంటి పరిస్థితుల్లో ఓటమి తర్వాత కాంగ్రెస్ హైకమాండ్‌పై కూడా ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

మన వెలుగు
MANA VELUGU TELUGU DAILY
సోమవారం 26 నవంబర్ 2024

## మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబును సన్మానించిన మార్కెట్ కమిటీ చైర్మన్



**మెట్ పల్లి (మన వెలుగు) నవంబర్ 25 :**మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబును సన్మానించిన మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ సన్మానించారు. సోమవారం హైదరాబాదులోని మినిస్టర్స్ క్వార్టర్స్ లోని ఆయన నివాసంలో టీపీసీసీ డెలిగేట్ మెంబర్ కల్వకుంట్ల సుజీత్ రావుతో కలసి గోవర్ధన్ మంత్రి శ్రీధర్ బాబును మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి ఘనంగా సన్మానించారు. తనపై నమ్మకంతో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియామకానికి కృషి చేసినందుకు మంత్రి శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ జిల్లా కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి, మహ్మద్ ఖుతుబోద్దీన్ పాషా, కూన రాకేష్, గిరి, మహబూబ్, కాంగ్రెస్ పార్టీ కత్తర్ సెల్ అధ్యక్షుడు కారం మారుతి, గోరుమంతుల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్ల నిర్మాణానికి కోటి రూపాయల నిధులు మంజూరు



**ముధోల్ (మన నవంబర్) నవంబర్ 25 :**బైంసా మండలంలోని పలు గ్రామాల్లో సిసి రోడ్ల నిర్మాణానికి కోటి రూపాయల నిధులు మంజూరైనట్లు ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ సోమవారం తన నివాసంలో జరిగిన కార్యక్రమంలో వెల్లడించారు. ఈ నిధులు కామోల్, మాంజ్రీ, బిజ్జుర్, కుంసర్ గ్రామాలకు ఇచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడిన పవార్ రామారావు పటేల్, ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాల్లో సి. సి. రోడ్ల నిర్మాణానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రతి గ్రామంలో రోడ్లు మరియు డ్రైనేజీ నిర్మాణం చేపట్టి గ్రామాల అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని ఆయన తెలిపారు. ఈ పనులు త్వరలో ప్రారంభం కానున్నాయి, అలాగే మరిన్ని నిధులు మంజూ రయ్యే అవకాశముందని కూడా ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అబ్దుల్ రజాక్, మాజీ వైస్ ఎంపీపీ నర్సారెడ్డి, నాయకులు సోలంకి భీమ్ రావు, బిజెపి మండల అధ్యక్షులు భూమేష్, మాజీ ఎంపిటిసిలు ప్రతాప్ సింగ్, వెంకట్ రెడ్డి, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్ల నిర్మాణానికి కోటి రూపాయల నిధులు మంజూరు



**ముధోల్ (మన నవంబర్) నవంబర్ 25 :**బైంసా మండలంలోని పలు గ్రామాల్లో సిసి రోడ్ల నిర్మాణానికి కోటి రూపాయల నిధులు మంజూరైనట్లు ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ సోమవారం తన నివాసంలో జరిగిన కార్యక్రమంలో వెల్లడించారు. ఈ నిధులు కామోల్, మాంజ్రీ, బిజ్జుర్, కుంసర్ గ్రామాలకు ఇచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడిన పవార్ రామారావు పటేల్, ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాల్లో సి. సి. రోడ్ల నిర్మాణానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రతి గ్రామంలో రోడ్లు మరియు డ్రైనేజీ నిర్మాణం చేపట్టి గ్రామాల అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని ఆయన తెలిపారు. ఈ పనులు త్వరలో ప్రారంభం కానున్నాయి, అలాగే మరిన్ని నిధులు మంజూ రయ్యే అవకాశముందని కూడా ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అబ్దుల్ రజాక్, మాజీ వైస్ ఎంపీపీ నర్సారెడ్డి, నాయకులు సోలంకి భీమ్ రావు, బిజెపి మండల అధ్యక్షులు భూమేష్, మాజీ ఎంపిటిసిలు ప్రతాప్ సింగ్, వెంకట్ రెడ్డి, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రంను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్



**ముధోల్ (మన వెలుగు) నవంబర్ 25 :** ముధోల్ మండలంలోని విట్టొలి గ్రామం పిఎసిఎస్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న వరి కొనుగోలు కేంద్రాన్ని సోమవారం సిద్ధ అడిషనల్ కలెక్టర్ విషయం బాబు పరిశీలించారు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగ కుండా చూడాలని సూచించారు బరి కొనుగోలు కేంద్రంలో హరి ధాన్యాన్ని రైతుల నుండి తీసుకున్న 24 గంటలలో రైతుల ఖాతాలో డబ్బులు జమవుతాయని తెలిపారు ఈ సందర్భంగా సూచనలు తెలియజేశారు అలాగే తాసిల్దార్ కార్యాలయంలో సమగ్ర కుటుంబ సర్వే డేటా ఎంట్రీ కేంద్రాన్ని అడిస్టర్ కలెక్టర్ సందర్శించి పలు వివరాలను శ్రీకాంత్ కు అడిగి తెలుసుకున్నారు ముధోల్ లోని కేజీబీవీ పాఠశాలను తనిఖీ చేశారు భోజనాన్ని పరిశీలించి సంతృ ప్తి వ్యక్తవరిచారు అనంతరం మండలంలోనీ తరోడ గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఓటర్ నమోదు కేంద్రాన్ని పరిశీలించి బిఎల్ వో కు వివరాలు అడిగి తెలుసుకున్నారు.

# గ్రీవెన్స్ డే సందర్భంగా పలు ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ



### - బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు ఆదేశం

**జగిత్యాల బ్యూరో ( మన వెలుగు ) నవంబర్ 25 :**ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబం ధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడడం జరుగుతోందని తెలిపారు.

# ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి





### జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

**ములుగు ప్రతినిధి (మన వెలుగు) నవంబర్ 25 :**ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్ర మానికి 31 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్య లను కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇంచార్జీ సంపత్ రావు, ఆర్డీఓ వెంకటేష్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డి ఎం అండ్ హెచ్ ఓ ఎన్. గోపాల్ రావు, సి పి ఓ ప్రకాష్, డి డి పోచం, డిసిఓ సర్దార్ సింగ్, ఎస్సి కార్పొరేషన్ ఈ డి తుల రవి,డి ఈ ఓ పాణినీ,ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల పక్షాన అసెంబ్లీలో మాట్లాడండి

### - ఎమ్మెల్యేకు వినతి పత్రం అందించిన రైతు స్వరాజ్య వేదిక

**నిర్మల్ ప్రతినిధి (మన వెలుగు) నవంబర్ 25 :**కౌలు రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం న్యాయం చేయడం లేదని రైతుల పక్షాన అసెంబ్లీలో తమ గళాన్ని వినిపించాలని ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ కు రైతు స్వరాజ్య వేదిక నాయకులు వినతి పత్రాన్ని అందించారు. సోమవారం తన నివాసంలో కలిసి రైతుల సమస్యలపై మాట్లాడారు. కౌలు రైతులకు ఎల్ ఈ సి కార్డులతో పాటు, రైతు భరోసా పథకం వర్తించేటట్లు చూడాలన్నారు. రాష్ట్రంలో లక్ష 17వేల కౌలు రైతులు ఉన్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం వారికి అన్యాయం చేస్తుందన్నారు. ఇప్పటివరకు రైతాంగానికి రైతు భరోసా నిధులు అందడం లేదని ఈ విషయాన్ని అసెంబ్లీలో ప్రస్తావించాలన్నారు. అదేవిధంగా 50 శాతం మంది రైతులకు ఇప్పటికి రుణమాఫీ రావడం లేదని, దీంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. అందరికీ రుణమాఫీ అందేలా చూడాలని వారు కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ మాట్లాడుతూ రైతాంగ సమస్యలపై అసెంబ్లీలో మాట్లాడుతానని, రైతులకు న్యాయం చేసే వరకు పోరాడుతానన్నారు. కార్యక్రమంలో రైతు స్వరాజ్య వేదిక ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సంగెపు బొర్రన్న, రైతులు మాణిక్ రావ్, లస్మన్న, కిస్టు, సతీష్, వెంకటేష్, వివేకానంద ఉన్నారు.



# తీన్మార్ మల్లన్న టీం ను ఆశ్రయించిన బాధితులు


### -ఆఫీసులో చుట్టూ తిరిగిన తీరని తిప్పలు
### - పట్టించుకోని అధికారులు
### - భూ కబ్జా చేసిన వాళ్ల నుంచి మా ప్రాణాలు కాపాడాలని మా భూమి మాకు ఇప్పించండి
### - తీన్మార్ మల్లన్న టీం తోనే మాకు న్యాయం జరుగుతుందన్న బాధితులు

**ముధోల్ (మన వెలుగు) నవంబర్ 25 :**నర్సాపూర్ మండలం లోని చాక్పల్లి గ్రామానికి చెందిన మంగలి ముత్యం, మంగలి గజ్జారం, మంగలి చిన్నయ్య, మంగలి మహేందర్ లకు అనువంశికంగా వచ్చినటువంటి భూమిని అదే గ్రామానికి చెందిన కండెల ముత్యం, కండెల దేవేందర్,కండెల పోశెట్టి అనే వ్యక్తులు కబ్జా చేసి మా భూమిని అమ్మివేయాలని ప్రయత్నిస్తున్నారు. మా భూమి మాకు వచ్చేలా చూడాలి అని తీన్మార్ మల్ల టీమ్ ని ఆశ్రయించిన బాధితులు.బాధితుల కథనం ప్రకారం.. జిల్లాలోని నర్సాపూర్ మండలం చాకపల్లి గ్రామా శివారు లో సర్వేనెంబర్ 667 లో 6.21 గుంటలా భూమి మంగ లి(అమ్మమ్మ )పోచ్చి,గజ్జ పట్టా భూమి ఉంది. గతంలో పోచ్చి అనే వ్యక్తి అదే గ్రామానికి చెందిన కుస్తాపురం పోశెట్టి గారికి 3 ఎకరాల భూమిని అమ్మటం జరిగిందనీ తెలిపారు. పోచ్చి కూతురైన మంగలి పోసానికి (అమ్మ) మిగతా భూమి పట్ట చేశారు. పోసాని అదే కుస్థాపూరం పోశెట్టి కి 1.4 గుంటల భూమి అమ్మి వేశారు. 20 గుంటల భూమిని కాంతాబాయ్ కి కౌలు కోసమని ఇస్తే మా భూమి ని కబ్జా లోకి వచ్చి పట్టా చేసుకున్నారనీ తెలిపారు. భూమి లో నుంచి 21 గుంటల భూమి కెనాల్ కోసం డిలేట్ కావ టం. కానీ మాకు ఎలాంటి నష్ట పరిహారం రాలేదు బాధి తులు అన్నారు. మా నలుగురు అన్నదమ్ముల పేర్ల మీద 17 గుంటల భూమి పట్టా ఉన్నా కూడా భూమిలోనికి మమ్మల్ని రానివ్వకుండా కండెల పోశెట్టి, ముత్యం, దేవేం దర్ మా పైన దాడి చేసున్నారని.గతంలో మేము పోలీస్ స్టేషన్ కి వెళ్లి కేసు పెడితే కేసు విత్ రా చేసుకుంటే మీ భూమి మీ కొలిచి ఇస్తామని ఒప్పంద పత్రం కూడా రాయించారు. తిరిగి కేసు విత్ డ్రా చేసుకున్న తర్వాత మాకు ఇబ్బంది పెట్టడం మాపైన కేసులు పెట్టడం వాళ్ల బంధువులతో బెదిరిస్తూ దాడి చేయిస్తున్నారు. మేం ఎన్ని ఆఫీస్ ల చుట్టు, అధికారులకు



తెలిపిన మాకు న్యాయం జరగటం లేదు. రాజకీయ నాయకుల అండదండలు చూసుకొని మపై కేసులు పెట్టి బెదిరిస్తున్నారనీ బాధి తులు తెలిపారు. మా భూమి మాకు ఇప్పించాలని నిర్మల్ జిల్లా, తీన్మార్ మల్లన్న టీమ్ అధ్యక్షులు గైని సాయి మోహన్ కు వల్ల బాధలు విన్నవించారు.సాయి మోహన్ మాట్లాడుతు ప్రజలకోసం పనిచేయాల్సిన అధికారులు చూసి చూడనట్టుగా ఉండటం మంచి పద్ధతి కాదని అన్నారు. గత ప్రభుత్వం మాదిరిగానే పేదల సమస్యలు పట్టి పట్టనట్టుగా వ్యవహారిస్తున్నారని అన్నారు. వీళ్ళు పాలు మార్లు తహసీల్దార్, ఆర్డీవో ఆఫీస్, పోలీస్ స్టేషన్ ల చుట్టి తిరిగి పిర్యాదు చేసిన ఇప్పటి వరకు పట్టించుకున్న నాధుడే కరువయ్యాడు. ఇప్పటికైనా పేదవారికి న్యాయం జరిగిలే చూడాలని సాయి మోహన్ డిమాండ్ చేశారు.

# బాసర త్రిబుల్ ఐటీ లో అడ్డగోలు దందా పట్టించుకోని అధికారులు



**నిర్మల్ ప్రతినిధి (మన వెలుగు) నవంబర్ 25 :** బాసర త్రిబుల్ ఐటీ లో అడ్డగోలు దందా గత కొన్ని రోజుల నుండి బాసర త్రిబుల్ ఐటీ విద్యార్థుల ఆరోగ్యంపై చిలగట మారుతున్న ప్రవేట్ దాబాలు ఒక ప్రైవేట్ దాబాల నుండి బాసర త్రిబుల్ ఐటీ కి బిర్యాని నోడుల్స్ ఎగ్ రైస్ ఇలా అనేక తినుబండారాలు ప్యాకింగ్ చేస్తూ బాసర త్రిబుల్ ఐటీ గేటు ముందర సంచులతో తీసుకెళ్లి విద్యార్థులకు అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నారు. ఇప్పటికే త్రిబుల్ ఐటీ కి పలుమార్లు ఫుడ్ పాయిజన్ అవి చాలామంది విద్యార్థులు అవస్థలకు గురయ్యారు ఒక మాజీ ప్రజా ప్రతినిధి అండదండలు చూసుకుని త్రిబుల్ ఐటీ అడ్డాగా మార్చుకుని దండ నడిపించుకుంటున్న కొంతమంది వీరభై కఠినంగా శిక్షించాలని ప్రైవేట్ వ్యక్తులతో తినుబండారాలు సపోర్ట్ చేయకూడదని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తుంది లేని యెడల ఏబీవీపీ విద్యార్థులతో కలిసి భారతీయ జనతా పార్టీ కూడా త్రిబుల్ ఐటీని ముట్టడి చేసే ఆస్కారం ఉంది అని తెలియజేసిన భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు మరియు ఏబీవీ పీ విద్యార్థులు



# పెన్షన్ ఇప్పిస్తానంటూ వృద్ధుడికి బురీడి

**ముధోల్ (మన వెలుగు) నవంబర్ 25 :**పెన్షన్ ఇప్పిస్తా అంటూ డబ్బులు తీసుకెళ్లిన ఘటన బైంసా పట్టణంలో చోటు చేసుకుంది కుబేర్ మండలం మాలేగా గ్రామానికి చెందిన గంగాధర్ అనే వృద్ధుడు సమానం బైంసా బ్యాంకు సర్వేస్ పాయింట్ వద్ద 30 వేలు డ్రా చేసుకొని బయటకు వచ్చాడు గుర్తు తెలియని వ్యక్తి పెన్షన్ ఇస్తా తాత అనీ పలకరించాడు రూ,19 వేలు తీసుకొని అధికారి వద్ద వెనకే భద్రం పై సంతకం చేపిస్తు నంటు పరారయ్యారు ఎంతకి రాకపోవడంతో బాధితుడు పోలీసులను ఆశ్రమించాడు

# ప్రభుత్వాన్ని అప్రతిష్ట పాలు చేసే ప్రయత్నం మానుకోవాలి

**- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు బ్లాక్ మెయిల్ చేసే ప్రయత్నం**

**- నిబంధనల ప్రకారమే చెక్కులు పంపిణీ చేస్తారు**

**- కాంగ్రెస్ ప్రభుత్వం చెక్కులు ఆపితే మీరు గతంలో ఎలా ఇచ్చారు**

**- కూకట్ పల్లి కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి**



**కూకట్పల్లి (మన వెలుగు) నవంబర్ 25 :** కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కాంగ్రెస్ ప్రభుత్వంపై అవాస్తవపు ఆరోపణలు మానుకోవాలని కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు వచ్చినప్పటికీ కాంగ్రెస్ నేతల ప్రోద్బలంతో చెక్కులు ఇవ్వడం లేదని విమర్శిస్తూ మాట్లాడిన మాటలకు శేరి సతీష్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సోమవారం మీడియాతో మాట్లాడుతూ తన మీద కోపంతో కళ్యాణ లక్ష్మి చెక్కులు ఆపకండి కూకట్ పల్లి నియోజకవర్గంలో నెల రోజులుగా 550 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులు నిలిపివేశారని ఆరోపించారు. మంత్రి చేతుల మీదగా లబ్ధిదారులకు అందజేస్తామని నెల రోజులుగా అధికారులు చెపుతున్నారు కానీ ఇవ్వడం లేదని విమర్శించారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎమ్మార్వో కార్యాలయం వద్ద కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పంపిణీ చేయలేదా అని ప్రశ్నించారు. మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందిన మీరు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొంటుంటే మిమ్మల్ని ఎవరు అడ్డుకున్నారు? ఏ విధంగానైనా మిమ్మల్ని ప్రోటోకాల్ విషయంలో ఇబ్బందులకు గురి చేశారు? అనవసరమైన ఎమోషనల్ మాటలతో కాంగ్రెస్ ప్రభుత్వం అస్థిరపరిచే విధంగా ప్రజలను రెచ్చగొట్టే విధంగా మాట్లాడడం సరికాదన్నారు. ప్రజల కోసం రాజకీయ పార్టీగా ప్రజాప్రతినిధిగా మాట్లాడడానికి అవకాశం ఉంటుంది కానీ అబద్ధాలు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మండలి విప్ మహేందర్ రెడ్డి, కూకట్ పల్లి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన బండి రమేష్ లపై విమర్శలు చేస్తే సహించ ప్రసక్తే లేదన్నారు. నేడు ఉదయం 11 గంటల వరకు లబ్దిదారులకు చెక్కులు పంపిణీ చేయకపోతే ఏంఆర్వో ఆఫీసు దగ్గర ధర్నా చేస్తా అని స్పష్టం చేశారు. ఏనాడైనా తెలంగాణ కోసం జరిగిన ఉద్యమంలో ధర్నా చేశావా అని ప్రశ్నించారు. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ప్రజలను రెచ్చగొట్టి రాజకీయ పబ్బం గడుపుకునే ప్రయత్నం చేస్తున్నారు. 72 వేల మెజార్టీతో గెలిచానని జబ్బలు చరుచుకోవడం కాదు, మరి పార్లమెంట్ ఎన్నికల్లో ఆ 72,000 ఓట్లు ఎక్కడికి పోయాయయో చెప్పగలవా అని ప్రశ్నించారు. ప్రజలు స్పష్టంగా గమనిస్తున్నారు. ఎవరు ఏమిటో అనేది భవిష్యత్తులో తెలుస్తుందని శేరి సతీష్ రెడ్డి స్పష్టం చేశారు. కే బి హెచ్ పి కాంగ్రెస్ డివిజన్ ప్రెసిడెంట్ తమ్మినేని ప్రవీణ్ కుమార్, నియోజకవర్గం కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ రేష్మ, నజీర్ బాయ్,అక్బర్, పిడికిలి గోపాల్ చౌదరి,శేషగిరి నాయుడుతదితరులు పాల్గొన్నారుస్ల ఫుడ్ పాయిజన్ అవి చాలామంది విద్యార్థులు అవస్థలకు గురయ్యారు ఒక మాజీ ప్రజా ప్రతినిధి అండదండలు చూసుకుని త్రిబుల్ ఐటీ అడ్డాగా మార్చుకుని దండ నడిపించుకుంటున్న కొంతమంది వీరభై కఠినంగా శిక్షించాలని ప్రైవేట్ వ్యక్తులతో తినుబండారాలు సపోర్ట్ చేయకూడదని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తుంది లేని యెడల ఏబీవీపీ విద్యార్థులతో కలిసి భారతీయ జనతా పార్టీ కూడా త్రిబుల్ ఐటీని ముట్టడి చేసే ఆస్కారం ఉంది అని తెలియజేసిన భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు మరియు ఏబీవీ పీ విద్యార్థులు

## కళ్యాణ లక్ష్మి చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేయాలి

**-లేదంటే ఎమ్మార్వో కార్యాలయం ఎదుట ధర్నా చేస్తాం**



**కూకట్పల్లి (మన వెలుగు) నవంబర్ 25 :** కూకట్ పల్లి నియోజక వర్గంలో నెల రోజులుగా 550 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులు నిలిపివేత మంత్రి చేతుల మీదగా లబ్ధిదారులకు అందజేస్తామని నెల రోజులుగా చెప్పుతున్న అధికారులు చెక్కుల కోసం కోసం ఎమ్మెల్యే ఇంటి చుట్టూ తిరుగుతున్న లబ్ధిదారులు కళ్యాణ లక్ష్మి షాది ముభరక్ చెక్కులు ఎమ్మెల్యే పంపిణీ చేసే ఆనవాయితీ కానీ ప్రభుత్వ అధికారులు మాత్రం మంత్రి వస్తేనే లబ్ధిదారులకు పంపిణీ చేస్తామని అంటు న్నారు. నెల రోజులుగా కలెక్టర్, ఆర్డిఓ , ఏంఆర్ఓలు, పలుమార్లు ఫోన్ చేసిన మంత్రి వస్తానే పంపిణీ అనే సమాధానం చెప్పాడం సరైన పద్ధతి కాదు ఎమ్మెల్యే రావడం అధికారులకు ఇబ్బంది అయితే అధికరులే పంపిణీ చేయండి కానీ కళ్యాణ లక్ష్మి లబ్దిదారులకు ఇబ్బంది పెట్టితే ఊరుకోము. నేడు ఉదయం 11 గంటల వరకు లబ్దిదారులకు పంపిణీ చేయకపోతే ఏంఆర్ఓ ఆఫీసు దగ్గర ధర్నా చేస్తాం

# ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయండి

**-సకాలంలో రైతులకు బిల్లుల చెల్లింపులు జరగాలి**

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**



**నిర్మల్ ప్రతినిధి (మన వెలుగు) నవంబర్ 25 :** వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.సోమవారం నిర్మల్ గ్రామీణ మండలం రత్నాపూర్ కాండ్లి గ్రామ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ తో కలిసి ఆమె తనఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి లోటుపాట్లు తలెత్తకుండా వేగవంతంగా పూర్తిచేయాలన్నారు. కొను గోలు కేంద్రాల వద్ద రైతులకు ఇబ్బందులు కలగకుండా సౌకర్యాలను కల్పించాలన్నారు. రైతుల నుంచి ధాన్యాన్ని సేకరించిన వెంటనే ట్యాబ్ ఎంట్రీ ప్రక్రియను పూర్తిచేసి, ధాన్యానికి సంబంధించిన రసీదుని ఇవ్వాలన్నారు. కొనుగోలు కేంద్రంలో నిర్వహిస్తున్న రిజిస్టర్లను తనిఖీ చేసి పలు కీలక సూచనలు చేశారు. అన్ని రకాల రిజిస్టర్ లను సక్రమంగా నిర్వహించాలన్నారు. కేంద్రాలకు ధాన్యం తీసుకువచ్చిన వెంటనే రైతుల నుంచి వారి ఖాతాల్లో డబ్బులు జమ చేసేందుకు గాను వారి ఆధార్, బ్యాంక్ పాస్ పుస్తకాల జిరాక్స్ కాపీలను తీసుకోవాలన్నారు. సకాలంలో రైతులకు బిల్లుల చెల్లింపులు జరగాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనలో మేరకు మాత్రమే ధాన్యం తూకం వేయాలన్నారు. అవసరమైన గన్నీ బ్యాగులు, టార్పాలిన్ అందుబాటులో ఉంచాలని సూచించారు. ప్యాడి క్లీనింగ్ యంత్రాల ద్వారా వరి ధాన్యాన్ని శుభ్రపరచడం ద్వారా తరుగు రూపంలో నష్టం రాదని కలెక్టర్ రైతులకు సూచించారు. కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఏవైనా సందేహాలు, ఫిర్యాదులు ఉన్నట్లయితే సహాయ కేంద్రానికి ఫోన్ ద్వారా సంప్రదించవచ్చునన్నారు. ధాన్యపు లారీలను వెంట వెంటనే గోదాములకు తరలించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డీఎస్ఓ కిరణ్ కుమార్, డిఎం వేణుగోపాల్, డిసిఓ రాజమల్లు, తహసిల్దార్ సంతోష్, ఎంపిడిఓ గజానంద్, అధికారులు, రైతులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీ లక్ష్మణచందా పాఠశాల తనిఖీ చేసిన డిఈఓ



**నిర్మల్ ప్రతినిధి (మన వెలుగు) నవంబర్ 25 :**లక్ష్మణచందా మండల కేంద్రంలోని కేబిబి పాఠశాల డిఈఓ రమణారావు సోమవారం తనిఖీ చేశారు పాఠశాలలోని తరగతి గదులు, వంట గదులను పరిశీలించి ఎప్పటి కప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు విద్యార్థు లకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం పెట్టాలని విద్యార్థుల ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## మృతిని కుటుంబాన్ని పరామర్శించిన ప్రభుత్వ విప్



**జగిత్యాల ప్రతినిధి (మన వెలుగు) నవంబర్ 25 :**వెల్గటూర్ మండలం చెగ్యం గ్రామ మాజీ సర్పంచ్ చెన్న పున్నం తండ్రి వీరయ్య ఇటీవల మృతి చెందగా విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సోమవారం పొన్నం కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.వారి వెంట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన ప్రజల సమస్యల పరిష్కారానికి త్వరితగతిన చర్యలు చేపట్టాలి



## అధికారులకు సూచించిన ఐటిడిఏ ఏపీఓ

**ఆదిలాబాద్ (మన వెలుగు) నవంబర్ 25 :**గిరిజన ప్రజల సమస్యల పరిష్కారానికి త్వరితగతిన చర్యలు చేపట్టాలని ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ ఐటీడీఏ ఏపీవో వసంతరావు సంబంధిత అధికారులకు తెలిపారు. సోమవారం ఉట్నూర్ ఐటీడీఏ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల అర్జీలను స్వీకరించారు. ఇంద్రవెల్లి మండలం వాడగావు గ్రామానికి చెందిన విజయ లక్ష్మి తనకి ఏదైనా ఉద్యోగం ఇప్పించమని,(ఉట్నూర్ మండలం చిన్నూగూడ గ్రామానికి చెందిన దుర్గ బాయి తనకు వర్ధాప్య పెన్షన్ మంజూరు చేయించామని ఇచ్చోడా మండలం దుప్పర్పేట్ గ్రామానికి చెందిన విలాస్ తనకి జిరాక్స్ సెంటర్ కొరకు లోన్ కల్పించామని కోరారు. పింఛన్, రెండుపడక గదుల ఇండ్లు, స్వయం ఉపాధి పథకాల మంజూరు, వ్యవసాయ, రెవెన్యూ శాఖలకు సంబంధించిన సమస్యలు పరిష్కరించాలని ప్రజలు దరఖాస్తులు సమర్పించారు. సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు .ఈ ప్రజావాణిలో ఏపిఒ (పివిటిజి)మెస్రం మనోహర్,పీహెచ్ఓ సందీప్ కుమార్, (పేసా కోఆర్డినేటర్ )వసంతరావు , డిపిఓ ప్రవీణ్, మేనేజర్ లింగు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రిజ్వాన్ పై దాడి పరామర్శించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి



**జగిత్యాల ప్రతినిధి (మన వెలుగు) నవంబర్ 25 :**జిల్లా కేంద్రంలోని అమీనబాద్ లో ఇర్ఫాన్ సోదరుడు రిజ్వాన్ పై ఆదివారం రాత్రి కత్తులతో దాడి భారీగా గాయాలు విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి వారి నివాసంలో కలిసి జరిగిన సంఘటనని తెలుసుకు న్నారు.అనంతరం వైద్యులతో మాట్లాడి మెరుగైన చికిత్స అందించాలని సూచించారు పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి.వారి వెంట కాంగ్రెస్ పార్టీ పట్టణ మైనార్టీ అధ్యక్షుడు నేహాల్ బాయ్ 11 వార్డు గిరిధర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో పఠన సామర్థ్యం పెంపొందించాలి



**ఆదిలాబాద్ (మన వెలుగు) నవంబర్ 25 :**ప్రాథమిక స్థాయిలో విద్యార్థుల్లో చదవడం అలవాటు చేయడం ద్వారా వారిని స్వతంత్ర పాఠకులుగా తీర్చిదిద్దవ చ్చునని మండల విద్యాధికారి శ్యాంసుందర్ అన్నారు. సోమవారం ఆదిలాబాద్ జిల్లా బీంపూర్ మండలంలోని మండల్ పరిషత్ ప్రాథమిక పాఠశాల పిప్పల్కోటి లో రూమ్ టు రీడ్ ఇండియా వారు ఏర్పాటు చేసిన మోడల్ లైబ్రరీని పాఠశాలలో ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ.... జిల్లాలో ప్రతి మండలానికి ఒక రూమ్ టు రీడ్ ఇండియా ట్రస్ట్, యూఎ స్ఏఐడి వారి సహకారంతో సెరి కార్యక్రమంలో భాగంగా ఎఫ్ ఎల్ ఎన్ కు అనుబంధంగా విద్యాశాఖ సమన్వయం తో మండల మోడల్ లైబ్రరీని ఏర్పాటు చేయడం జరిగింద ని అన్నారు.రూమ్ టు రీడ్ ఇండియా వారు ఏర్పాటు చేసిన ఈ మోడల్ లైబ్రరీలో వివిధ రకాల రంగురంగుల కథల పుస్తకాలను, పఠన సామాగ్రి ద్వారా విద్యార్థుల్లో విద్య సామర్థ్యాలు పెంపొందించవచ్చని, తల్లిదండ్రులు వారి ఇంటి వద్ద మంచి విలువలతో కూడిన విద్యాభ్యాసం అందించాలని తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని రకాల వసతులతో పాటు సుశిక్షులైన ఉపాధ్యాయుల ద్వారా బోధన జరుగుతుందని తెలియజేశారు.ఈ విద్యా సంవత్సరంలో రూం టు రీడ్ ఇండియా ట్రస్ట్ ద్వారా అన్ని మండలాల్లో మోడల్ లైబ్రరీస్ కూడా ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ గ్రంథాలయాల ద్వారా విద్యార్థుల్లో అర్థవం తమైన పఠన సామర్థ్యాలు పెంపొందించి తద్వారా తరగతి వారి కనీస సామర్థ్యాలు సాధించేలా ఉపాధ్యాయులు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు,తల్లిదండ్రులు సమాజం లో ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి శ్యాంసుందర్, ప్రధానోపాధ్యాయులు విలాస్ , అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్, గ్రామస్తులు, నాయకులు, ఉపాధ్యాయులు, రూమ్ టు రీడ్ టీం సభ్యులు మహేందర్, విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనం నడిపిన కేసులో ఒకరికి పది రోజుల జైలు శిక్ష

**జగిత్యాల బ్యూరో (మన వెలుగు) నవంబర్ 25 :**మద్యం సేవించి వాహనా నడిపిన కేసులో ఒకరికి పది రోజుల జైలు శిక్ష విధిస్తూ స్పెషల్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ సెకండ్ క్లాస్ గంప కరుణాకర్ సోమవారం తీర్పుని చ్చారు. ట్రాఫిక్ ఎస్ఐ మల్లేశం తెలిపిన వివరాల ప్రకారం.. విధ్యానగర్, జగిత్యాల చెందిన నజీర్ ఉస్మాన్ షేఖ్ అనే వ్యక్తి మద్యం సేవించి అజాగ్రత్తగా వాహనం నడపడంతో కేసు నమోదుచేసి సంబంధిత కోర్టు లో హాజరుపరచగా న్యాయమూర్తి పది రోజుల జైలు శిక్ష విధించడం జరిగింది. మద్యం సేవించి వాహనాలు నడపటం వలన రోడ్డు ప్రమా దాలు జరిగి ప్రాణాలు కోల్పోతున్నారు. కావున మద్యం సేవించి వాహనాలు నడపకండి తప్పకుండా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని ట్రాఫిక్ ఎస్ఐ సూచించారు.

# జిల్లా కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలిపిన గల్ఫ్ బాధితుడు

**నిర్మల్ ప్రతినిధి (మన వెలుగు) నవంబర్ 2 5:**కేవలం కొద్దిరోజుల క్రితం గల్ఫ్ దేశం కువైట్ వెళ్లి, ఎడారిలో ఒంటెలను కాస్తూ, అనుకోకుండా సరిహద్దు దాటి సౌదీ అరేబియా చేరుకున్న రాథోడ్ నాందేవ్ అనేక కష్టాల్లో చిక్కుకున్నాడు. ఆ తర్వాత జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ చొరవతో, భారత ప్రభుత్వ, రాష్ట్ర ప్రభుత్వ సహాయంతో, ఆయన సురక్షితంగా స్వదేశానికి తిరిగి వచ్చారు.ఈ సందర్భంగా, సోమవారం నాడు, నాందేవ్ తన కుటుంబంతో కలిపి కలెక్టర్ అభిలాష అభినవ్ కు, జిల్లా అధికార యంత్రాంగానికి కృతజ్ఞతలు తెలియజే శారు. సౌదీ అరేబియాలో చిక్కుకున్న విషయాన్ని సోషల్ మీడియా ద్వారా తెలుసుకున్న తర్వాత, కలెక్టర్ అభిలాష అభినవ్ వెంటనే కేంద్ర విదేశాంగ శాఖ మరియు రాష్ట్ర ప్రభుత్వంతో అనుసంధానం చేసి, నాందేవ్ ని సురక్షితంగా స్వదేశానికి తీసుకొచ్చారు.ఈ సందర్భంగా, రాథోడ్ నాందేవ్, గల్ఫ్ దేశాలకు వెళ్లాలనుకున్న వారికి సూచిస్తూ, అనధికార ఏజెంట్లకు నమ్మకపడకుండా, ప్రభుత్వ గుర్తిం పు పొందిన ఏజెంట్ల ద్వారా మాత్రమే వలస వెళ్లాలని సూచించారు. ఆయనకు తక్షణ ఉపాధి కల్పించేందుకు కలెక్టర్ చర్యలు తీసుకుంటామని తెలిపారు.



# విద్యార్థులకు టై బెల్టుల పంపిణీ



**నారాయణ పేట ప్రతినిధి (మన వెలుగు) నవంబర్ 25 :**నారాయణపేటజిల్లా గుండుమాల్ మండలంలోగల ప్రాథమిక ఉన్నత పాఠశాల బలభద్రయపల్లి గల విద్యార్థు లకు కేర్ ఫౌండేషన్ మహబూబ్నగర్ వారి సహకారంతో టై బెల్ట్ లను పంపిణీచేయడం జరిగింది. పాఠశాల లో 150 మందివిద్యార్థులకు టై బెల్ట్ లను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండలం విద్యాధికారి శేఖర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ విద్యార్థులు ఇష్టపడి చదివి విద్యాప్ర మాణాలను పెంచుకోవాలని విద్యార్థులకుసూచించారు. ఈ సందర్భంగా కేర్ ఫౌండేషన్ మహబూబ్నగర్ వ్యవస్థా పకులు శ్రీ జాన్ సుందర్ విద్యార్థులు క్రమశిక్షణ దేశభక్తి ని అలవరచుకోని మంచిగా చదువు కొని ఉన్నత స్థాయి కి చేరుకోవాలని విద్యార్థులకుసూచించారు ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులకు టై బెల్ట్లు పంపిణీ చేసిన కేర్ ఫౌండేశాన్ మహబూబ్నగర్ వారికి ధన్యవా దాలు తెలిపారు. ఫౌండేషన్ సభ్యులను ఘనంగా సన్మా నం చెయ్యడం జరిగింది. అదేవిధంగా ఈ కార్యక్రమంలో విద్యార్థులకు ఉచిత యూనిఫాంలను పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మండలం విద్యాదికారి శ్రీ శేఖర్రెడ్డి సి.ఆర్.పి దస్తయ్య,పాఠశాల ప్రధానోపాధ్యా యులు శ్వేత .ఉపాధ్యాయులు నరసింహ .వైష్ణవి శ్రీ వాణి రామకృష్ణ పాల్గొని విజయవంతంచే శారు. కేర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు శ్రీజాన్ సుందరం పాల్గొనివిజయవంతంచే శారు. ఈ కార్యక్రమంలో నారాయణపేటజిల్లా అంబేద్కర్ ముువ నాయకులు చిన్నికృష్ణ, గౌరగాల కృష్ణ, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని విజయవంతం చేశారు.

# బండు పటేల్ ను పరామర్శించిన ఆత్రం సుగుణక్క, శ్రీకాంత్ రెడ్డి



**ఆదిలాబాద్ ప్రతినిధి (మన వెలుగు) నవంబర్ 25 :**ఆదిలాబాద్ జిల్లా సిరికొండ మండలంలోని రాజంపేట గ్రామానికి చెందిన బండు పటేల్ ఇటీవల పాము కాటుకు గురయ్యాడు. జిల్లా కేంద్రంలోని రిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందు తున్నాడు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జి ఆత్రం సుగుణక్క, కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి ఆయనను పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అదేవిదంగా ఆసువత్రిలోని అత్యవసర విభాగంలో చికిత్స పొందుతున్న పలువురిని పరామర్శించారు. మెరుగైన వైద్య సేవలు అందించాలని రిమ్స్ వైద్యులకు సూచించారు.

## స్వీట్ హౌస్ ఓనర్ పై దాడి చేసిన కస్టమర్లు




**జగిత్యాల ప్రతినిధి (మన వెలుగు) నవంబర్ 25 :**తిన్న స్వీట్ లకు బిల్లు ఇవ్వమని అడిగినందుకు స్వీట్ షాప్ యజమానిపై పొన్నం లావణ్యతో మరో ఇద్దరు దాడికి పాల్పడ్డ ఘటన జగిత్యాల జిల్లా కేంద్రంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. జగిత్యాల జిల్లా కేంద్రంలోని మోచి బజార్ లో ఉన్న బాలాజీ స్వీట్ హౌస్ లో ఆదివారం సాయంత్రం పొన్నం లావణ్య మరో ఇద్దరు వ్యక్తులు స్వీట్ లు తీన్నారు. డబ్బులు ఇవ్వమని స్వీట్ హౌస్ ఓనర్ అడగడంతో లావణ్యతో పాటు మరో ఇద్దరు వ్యక్తులు స్వీట్ హౌస్ ఓనర్ పై దాడి చేశారు. దీనితో బాలాజీ స్వీట్ హౌస్ ఓనర్ డయల్ 100 కు ఫిర్యాదు చేయడంతో ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు సమాచారం.

# రోజూ ఒక క్యారెట్‌ను తింటే ఏం జరుగుతుందో తెలుసా..?

%ఖుఅశ్రీఎ నాఅవ ఝుతీతీశ్రీ% ఎ మనం రోజూ రకరకాల కూరగాయలను తింటుంటాం. అన్ని రకాల కూరగాయలు లేదా ఆకుకూరలు మనకు ఏదో ఒక విధంగా ఉపయోగపడుతాయి. అయితే కూరగాయల్లో క్యారెట్లు ప్రత్యేకమైనవని చెప్పవచ్చు. ఎందుకంటే వీటిని ఉడికించాల్సిన పనిలేదు. నేరుగా అలాగే పచ్చిగా తినవచ్చు. ఈ క్రమంలోనే రోజూ క్యారెట్లను తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చని న్యూట్రిషనిస్టులు చెబుతున్నారు. క్యారెట్లలో అనేక పోషకాలు ఉంటాయి. మన శరీరానికి ఉపయోగపడే అనేక పోషకాలకు క్యారెట్లు నెలవుగా ఉన్నాయి. క్యారెట్లను రోజుకు ఒకటి చొప్పున తిన్నా చాలు ఎంతో లాభం కలుగుతుందని డాక్టర్లు సైతం చెబుతున్నారు. క్యారెట్లను రోజూ తింటే ఏం జరుగుతుందో ఇప్పుడు తెలుసుకుందాం.

క్యారెట్లలో బీటాకెరోటిన్ సమృద్ధిగా ఉంటుంది. ఇది మన శరీరంలో విటమిన్ ఎ గా మారుతుంది. దీని వల్ల కంటి చూపు మెరుగు పడుతుంది. రోజుకు ఒక క్యారెట్‌ను తింటే కొన్ని రోజులకు చూపు స్పష్టంగా మారుతుంది. దీంతో కళ్లద్దాలను తీసి పడేస్తారు. క్యారెట్‌ను రోజుకు ఒకటి తింటే రేచీకటి సమస్య కూడా ఉండదు. అలాగే వయస్సు మీద పడడం వల్ల వచ్చే శుక్లాల సమస్య నుంచి సైతం బయట పడవచ్చు. కంటి ఆరోగ్యం మెరుగు పడుతుంది. క్యారెట్లలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తుంది. దీంతో శరీరం ఇన్‌ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాటం చేస్తుంది. అలాగే గాయాలు, పుండ్లు త్వరగా మానుతాయి. క్యారెట్లలో బీటా కెరోటిన్, యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి చర్మాన్ని సూర్యకాంతి నుంచి కాపాడుతాయి. వయస్సు మీద పడడం వల్ల వచ్చే ముడతలను తగ్గిస్తాయి. దీంతో ఎల్లప్పుడూ యవ్వనంగా కనిపిస్తారు. చర్మంలో సహజసిద్ధమైన కాంతి పెరుగుతుంది. చర్మం యొక్క టోన్ మెరుగు పడుతుంది. క్యారెట్లలో డైటరీ ఫైబర్ అధికంగా ఉంటుంది. అందువల్ల రోజుకు ఒక క్యారెట్‌ను తింటే జీర్ణవ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. దీంతో మలబద్దకం తగ్గుతుంది. జీర్ణవ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. క్యారెట్లలో పొటాషియం అధికంగా ఉంటుంది. ఇది శరీరంలో రక్త సరఫరాను మెరుగు పరుస్తుంది. దీంతో బీపీ నియంత్రణలో ఉంటుంది. క్యారెట్లలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు గుండె పోటు ప్రమాదాన్ని తగ్గిస్తాయి. రక్తనాళాలను ఆరోగ్యంగా ఉంచుతాయి. దీంతో హార్ట్ ఎటాక్ రాకుండా అడ్డుకోవచ్చు. క్యారెట్లలో క్యాలరీలు తక్కువగా, ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది బరువు తగ్గేందుకు ఎంతగానో సహాయ పడుతుంది. సాయంత్రం స్నాక్స్‌కు బదులుగా క్యారెట్‌ను తింటే బరువు తగ్గవచ్చు. బరువు నియంత్రణలో ఉంటుంది. క్యారెట్లను తినడం వల్ల కడుపు నిండిన భావన కలుగుతుంది. దీంతో ఆహారం తక్కువగా తింటారు. దీని వల్ల బరువు తగ్గడం తేలికవుతుంది.

# జిల్లా కలెక్టర్ దృష్టికి పలు సమస్యలపై ఫిర్యాదు





**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) నవంబర్ 25 :**నిజామాబాద్ జిల్లా బాల్కొండ లో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నా ఇంటిగ్రేటెడ్ గురుకుల కళాశాలల మంజూరు ఇవ్వాలని అలాగే బాల్కొండ లో డబల్ బెడ్ రూం ల ఎంపికలో లొసగులు ఉన్నాయని ఇల్లు లేని నిరుపేదలకు కుటుంబంలో అనాథ పిల్లల కుటుంబాలకు డబల్ బెడ్ రూం లు కేటాయించాలని కోరుతూ ఆల్ ఇండియా వ్యాయమ విద్య మైత్రి సంగం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి,నిజామాబాద్ రీజినల్ స్పోర్ట్స్ కోర్డినేటర్ బ్రహ్మ రౌతు నర్సింగ్ రావు నిజామాబాద్ జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు గారికి సోమవారం ప్రజావాణీలో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నియోజక వర్గ కేంద్రంలో సమీకృత గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేస్తున్న తరుణంలో మొదటి రెండవ విడుత జిల్లా లో ఆర్మూర్,బోధన్ కు గురుకులాలు మంజూరు ఇచ్చారని బాల్కొండ లో సర్కార్ భూమి లేదని కారణంగా మంజూరి ఇవ్వలేదని,బాల్కొండ లో సర్వే నెంబర్ 1332,1333 ఫకీర్ , ముక్కిడి గుట్టలతో సహా మొరం దందా నాయకులు గుట్టల్ని త్రవ్వగా 75 ఎకరాల భూమి "లెవెల్ అయి ఉందని" ఈ విషయం ఫిబ్రవరి 2 నుండి 29 వరకు ప్రభుత్వానికి చెందిన ఐదుగురు సర్వే బృందం సర్వే చేసి ప్రభుత్వ భూముల్ని గుర్తించిచారని ఈ భూముల్లోనే గురుకుల పాఠశాల ఏర్పాటు చెయ్యాలని కలెక్టర్ ను కోరారు.

**డబల్ బెడ్రూమ్ లో అవకతవకలు....**

బాల్కొండ లో మొదటి విడుత డబుల్ బెడ్రూమ్ ఎంపికలో అనేక అవకతవకలు జరిగియని,ఇల్లు ఉండి వ్యవసాయ భూములు కలిగిన వారికీ,ఉద్యోగులకు, డబుల్ బెడ్ రూమ్స్ కేటాయించారని నిజామాబాద్ జిల్లా మానవహ క్కుల కౌన్సిల్ సామాజిక సాంస్కృతిక అద్యక్షులు బ్రహ్మ రౌతు నర్సింగ్ రావు నిజామాబాద్ జిల్లా కలెక్టర్ గారికి సోమవారం ప్రజా వాణీలో ఫిర్యాదు చేశారు. మొదటి విడత కేటాయింపుల్లో అమ్మ , నాన్న రోడ్డు ప్రమాదంలో మరణించడంతో ముగ్గురు పిల్లలు అనాథలై నేడు దుర్భర స్థితిలో అనాదలుగా జీవనాన్ని కొనసాగుతున్న వారికి డబుల్ బెడ్ రూంలు ఇవ్వకుండా అన్యాయం చేశారని, పైగా ఒకే వర్గానికి చెందిన కుటుంబాలు ఇల్లు ఉండి పైగా ఆర్థికంగా బాగున్న వారికే అత్యధిక సంఖ్యలో డబుల్ బెడ్రూంలో కేటాయించారని వారు ఫిర్యాదు చేశారు.

# రాత్రి పూట మూత్ర విసర్జనకు ఎక్కువగా లేస్తున్నారా.. అయితే అది షుగర్ కావచ్చు.



రక్తంలో షుగర్ లెవల్స్ అధికంగా ఉంటే ఆ స్థితిని డయాబెటిస్ అంటారన్న విషయం అందరికీ తెలిసిందే. క్లోమగ్రంథి ఇన్సులిన్‌ను ఉత్పత్తి అసలు చేయకపోతే అప్పుడు వచ్చే షుగర్‌ను టైప్ 1 డయాబెటిస్ అంటారు. రక్తంలో షుగర్ లెవల్స్ అధికంగా ఉంటే ఆ స్థితిని డయాబెటిస్ అంటారన్న విషయం అందరికీ తెలిసిందే. క్లోమగ్రంథి ఇన్సులిన్‌ను ఉత్పత్తి అసలు చేయకపోతే అప్పుడు వచ్చే షుగర్‌ను టైప్ 1 డయాబెటిస్ అంటారు. అదే క్లోమగ్రంథి ఇన్సులిన్‌ను తగినంత ఉత్పత్తి చేసినా శరీరం దాన్ని వినియోగించుకోకపోతే అలాంటి స్థితిని టైప్ 2 డయాబెటిస్ అంటారు. ఇక గర్భిణీలకు గర్భంతో ఉన్న సమయంలోనే వచ్చే డయాబెటిస్‌ను జెస్టేషనల్ డయాబెటిస్ అంటారు. ఇలా డయాబెటిస్ అనేది పలు రకాలుగా ఉంటుంది. అయితే ప్రస్తుతం చాలా మంది అస్తవ్యస్తమైన జీవన విధానం కారణంగా టైప్ 2 డయాబెటిస్ బారిన పడుతున్నారు. కానీ ఏ రకమైన డయాబెటిస్ వచ్చినప్పటికీ మన శరీరం దాదాపుగా ఒకేలాంటి లక్షణాలను తెలియజేస్తుంది. రక్తంలో చక్కెర స్థాయిలు అధికంగా ఉంటే కిడ్నీలు ఆ షుగర్‌ను బయటకు పంపించేందుకు ప్రయత్నిస్తుంటాయి. దీంతో మూత్ర విసర్జన ఎక్కువ సార్లు వెళ్లాల్సి వస్తుంది. అయితే రాత్రిపూట కూడా మూత్ర విసర్జనకు మీరు ఎక్కువ సార్లు వెళ్తుంటే దాన్ని డయాబెటిస్‌గా అనుమానించాలి. రక్తంలో చక్కెర స్థాయిలు మరీ ఎక్కువగా ఉంటే రాత్రిపూట ఎక్కువ సార్లు మూత్ర విసర్జన చేయాల్సి వస్తుంది. ఈ లక్షణం ఎవరిలో అయినా ఉంటే దాన్ని షుగర్‌గా అనుమానించాలి. వెంటనే డాక్టర్‌ను కలిసి పరీక్షలు చేయించుకోవాలి. అలాగే రక్తంలో అధికంగా ఉండే చక్కెర స్థాయిల కారణంగా చాలా మందికి చెమట ఎక్కువగా వస్తుంది. చెమట బాగా పడుతుందంటే దాన్ని కూడా డయాబెటిస్‌గా అనుమానించాల్సిందే

డయాబెటిస్ ఉంటే గొంతు త్వరగా ఎండిపోతుంది. శరీరంలోని నీరు త్వరగా బయటకుపోతుంది కనుక అలా జరుగుతుంది. గొంతు ఎండిపోయే సరికి దగ్గు కూడా వస్తుంది. గొంతు పొడిగా మారుతుంది. అలాగే కంటి చూపు కూడా స్పష్టంగా ఉండదు. రక్తంలో చక్కెర స్థాయిలు ఎక్కువగా ఉంటే కంటి చూపు మందగిస్తుంది. అంతకు ముందు అన్నీ స్పష్టంగా కనిపించినవి కూడా మసకగా కనిపిస్తుంటాయి. ఇలా ఎవరికైనా జరుగుతుంటే వారికి డయాబెటిస్ ఉందని అర్థం. వెంటనే స్పందించకపోతే డయాబెటిక్ రెటినోపతి వచ్చే అవకాశాలు ఉంటాయి. దీని వల్ల కంటి చూపు పోయే ప్రమాదం ఉంటుంది. కనుక ఈ లక్షణాన్ని ఎవరూ అసలు నిర్లక్ష్యం చేయకూడదు.

రక్తంలో చక్కెర స్థాయిలు ఎక్కువగా ఉంటే శరీర కణాలు దాన్ని ఉపయోగించుకోలేకపోతే అప్పుడు కణాలకు ఆహారం లభించదు. ఫలితంగా ఆహారం తిన్నా కూడా ఇంకా ఆకలిగానే ఉంటుంది. ఈ లక్షణాన్ని కూడా డయాబెటిస్‌గానే అనుమానించాలి. షుగర్ కంట్రోల్‌లో లేకపోతే తిన్న వెంటనే మళ్లీ తినాలనిపిస్తుంది. ఆకలి అవుతుంది. అలాగే రక్తంలో అధికంగా ఉండే షుగర్ లెవల్స్ కారణంగా రక్త సరఫరాకు సైతం ఆటంకం ఏర్పడుతుంది. దీంతో కాళ్లు, చేతులకు రక్తం సరిగ్గా సరఫరా అవదు. ఫలితంగా ఆయా భాగాల్లో సూదులతో గుచ్చినట్లుగా ఉంటుంది. కనుక ఈ లక్షణాలు ఎవరిలో అయినా కనిపిస్తుంటే ఏమాత్రం నిర్లక్ష్యం చేయకుండా వెంటనే డాక్టర్‌ను కలిసి పరీక్షలు చేయించుకోవాలి. షుగర్ ఉన్నట్లు తేలితే వెంటనే మందులను వాడాలి. దీంతో శరీరంలోని ఇతర అవయవాలపై భారం పడకుండా కాపాడుకోవచ్చు.

# ఈ లక్షణాలు కనిపిస్తున్నాయా.. అయితే అది సైలెంట్ కిల్లర్.. హైబీపీ కావచ్చు..!

%ఎఅస్త్రష్ట దీూ నాఎఎజూశీఎం% ఎ హైబీపీ అనేది ప్రస్తుతం సైలెంట్ కిల్లర్‌లా మారింది. ఇది ఉన్నట్లు కూడా చాలా మందికి తెలియడం లేదు. దీంతో లక్షణాలు తెలియడం లేదు. ఫలితంగా హార్ట్ ఎటాక్‌ల బారిన పడుతున్నారు. ప్రాణాలను కోల్పోతున్నారు. ప్రపంచ వ్యాప్తంగా చాలా మంది హైబీపీ సమస్యతో ఇబ్బందులు పడుతున్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ చెబుతున్న ప్రకారం మన దేశంలో ప్రతి నలుగురిలో ఒకరికి హైబీపీ ఉందంటే సమస్య ఎంత తీవ్రంగా మారిందో ఇట్టే అర్థం చేసుకోవచ్చు. ఇక హైబీపీ ఉన్నవారిలో 12 శాతం మంది మాత్రమే బీపీని కంట్రోల్‌లో ఉంచుకుంటున్నారట. మిగిలిన వారికి అసలు బీపీ కంట్రోల్‌లో ఉండడం లేదని చెబుతున్నారు. కాబట్టి బీపీ ఉన్నవారు కచ్చితంగా జాగ్రత్తలను తీసుకోవాల్సి ఉంటుంది. లేదంటే హార్ట్ ఎటాక్ బారిన పడి ప్రాణాలను కోల్పోతారు. చాలా మంది రాత్రి పూట మూత్ర విసర్జనకు నిద్ర లేస్తుంటారు. టైప్ 1 లేదా 2 డయాబెటిస్ ఉన్నవారు సహజంగానే రాత్రి పూట మూత్ర విసర్జనకు నిద్ర లేస్తారు. కానీ ఈ వ్యాధులు లేకున్నా రాత్రి పూట మెళకువ వస్తుందంటే మీకు హైబీపీ ఉందేమో ఒకసారి చెక్ చేయించుకోండి. సాధారణంగా ఇలాంటి వారిలో 40 శాతం మందికి హైబీపీ ఉంటుందట. కనుక మీకు కూడా ఈ లక్షణం ఉంటే ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే డాక్టర్‌ను కలవండి. ఇక హైబీపీ ఉన్నవారికి ఛాతిలో నొప్పిగా ఉంటుంది. ఛాతిపై బరువు పెట్టినట్లు అనిపిస్తుంది. దీని వల్ల కిడ్నీలు, మెదడు, గుండెపై ప్రభావం పడుతుంది. అయితే కొందరు ఛాతిలో వచ్చే నొప్పిని గ్యాస్ నొప్పిగా భ్రమపడుతుంటారు. కానీ ఈ తరహా నొప్పి వస్తే బీపీ ఉందేమో ఒకసారి చెక్ చేయించుకోవాలి. దీంతో ముందుగానే జాగ్రత్త తీసుకున్నవారు అవుతారు. హైబీపీ సమస్య ఉంటే చాలా మందికి తలతిరిగినట్లు అనిపిస్తుంది. ఒళ్లంతా చెమటలు పడుతుంటాయి. ఈ సమస్య గనక ఉంటే బీపీగా అనుమానించాల్సిందే. హైబీపీ ఉన్నవారిలో సుమారుగా 50 శాతం మందికి తలతిరిగే సమస్య ఉంటుందని వైద్య నిపుణులు చెబుతున్నారు. కనుక మీకు కూడా ఇలాంటి లక్షణం ఉంటే జాగ్రత్త పడండి. నిర్లక్ష్యం వహించకండి. అలాగే హైబీపీ ఉంటే రక్త సరఫరా సరిగ్గా ఉండదు. దీంతో కంటి



చూపు స్పష్టంగా ఉండదు. కళ్లు మసకబారినట్లు కనిపిస్తాయి. చూపు మందగిస్తుంది. మీకు ఇలాంటి లక్షణం ఉంటే బీపీ ఉందేమో చెక్ చేయించుకోండి.

ఇక హైబీపీ ఉన్నవారు చాలా జాగ్రత్తలను తీసుకోవాల్సి ఉంటుంది. డాక్టర్లు ఇచ్చిన మందులను వాడడంతోపాటు తాజా ఆకుకూరలు, పండ్లు, కూరగాయలను తింటుండాలి. ముఖ్యంగా పొటాషియం అధికంగా ఉండే అరటి పండు వంటి ఆహారాలను తింటుంటే బీపీ కంట్రోల్ అవుతుంది. అలాగే వ్యాయామం చేయడం, యోగా, ధ్యానం చేయడం వంటివి కూడా పాటించాలి. ఈవిధంగా సూచనలు పాటిస్తే హైబీపీ కంట్రోల్ అవుతుంది. ఆరోగ్యంగా ఉంటారు. గుండె పోటు రాకుండా చూసుకోవచ్చు. గుండె ఆరోగ్యంగా ఉంటుంది.

# రోజూ ఒక పైనాపిల్ పండును తింటే ఏం జరుగుతుందో తెలిస్తే వెంటనే తినడం మొదలు పెడతారు..!



పైనాపిల్ పండు చూసేందుకు అంత ఆకర్షణీయంగా ఉండదు. అలాగే రుచి కూడా పుల్లగా ఉంటుంది. కనుక చాలా మంది ఈ పండును తినేందుకు వెనుకడుగు వేస్తుంటారు. అయితే వాస్తవానికి పైనాపిల్ పండు మనకు లభించిన వరం అనే చెప్పవచ్చు. . అలాగే రుచి కూడా పుల్లగా ఉంటుంది. కనుక చాలా మంది ఈ పండును తినేందుకు వెనుకడుగు వేస్తుంటారు. అయితే వాస్తవానికి పైనాపిల్ పండు మనకు లభించిన వరం అనే చెప్పవచ్చు. ఈ పండ్లను రోజూ తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చని న్యూట్రిషనిస్టులు చెబుతున్నారు. పైనాపిల్ పండును కనీసం రోజుకు ఒకటి లేదా ఒక కప్పు పైనాపిల్ పండు ముక్కలను అయినా తినాలని వారు సూచిస్తున్నారు. పైనాపిల్ పండును రోజూ తినడం వల్ల అనేక వ్యాధులను నయం చేసుకోవచ్చని వారు అంటున్నారు. పైనాపిల్ పండ్లలో విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. విటమిన్ సి వల్ల మన శరీరం కొల్లాజెన్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఇది చర్మం సాగే గుణాన్ని ప్రేరేపిస్తుంది. చర్మం దృఢంగా ఉండేలా చేస్తుంది. పైనాపిల్ పండ్లలో యాంటీ ఆక్సిడెంట్లు కూడా ఎక్కువగానే ఉంటాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. దీంతో ముఖంపై ముడతలు, మచ్చలు, గీతలు ఉండవు. ముఖం కాంతివంతంగా మారుతుంది. పైనాపిల్ పండ్లను తినడం వల్ల మనకు కలిగే అతి పెద్ద ప్రయోజనం ఏంటంటే.. జీర్ణశక్తి పెరుగుతుంది. పైనాపిల్ పండ్లలలో బ్రొమెలెయిన్ అనే ఎంజైమ్ ఉంటుంది. ఇది మనం తినే ప్రోటీన్లను త్వరగా జీర్ణం చేస్తుంది. మాంసాహారం తిన్నప్పుడు సరిగ్గా జీర్ణం అవ్వాలంటే పైనాపిల్ పండ్లకు చెందిన ముక్కలను నమిలి తింటుంటే ఫలితం ఉంటుంది. ప్రోటీన్లను త్వరగా జీర్ణం చేసే శక్తి పైనాపిల్ కు ఉంటుంది. ఈ పండ్లను తినడం వల్ల జీర్ణక్రియ మెరుగు పడుతుంది. తరచూ తింటుంటే గ్యాస్, కడుపు ఉబ్బరం, ఇతర జీర్ణ సమస్యల నుంచి కూడా ఉపశమనం లభిస్తుంది. పైనాపిల్ పండ్లలో యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. ఇవి శరీరంలోని వాపులను తగ్గిస్తాయి. ముఖ్యంగా ఆర్థరైటిస్, సైనస్ వంటి సమస్యలతో బాధపడుతున్నవారికి లేదా గాయాలు, పుండ్లు అయిన వారికి పైనాపిల్ పండ్లు ఎంతగానో మేలు చేస్తాయి. ఈ పండ్లను తింటే ఆయా సమస్యల నుంచి త్వరగా బయట పడవచ్చు. పైనాపిల్ పండ్లు సహజసిద్ధమైన డై యురెటిక్ గుణాలను కలిగి ఉంటాయి. అందువల్ల శరీరంలో అధికంగా ఉండే నీటిని ఇవి బయటకు పంపుతాయి. దీంతో కిడ్నీలు ఆరోగ్యంగా ఉంటాయి. కిడ్నీవ్యాధులు రాకుండా చూసుకోవచ్చు. పైనాపిల్ పండ్లలో అనేక రకాల విటమిన్లు ఉంటాయి. ముఖ్యంగా ఈ పండ్లలో విటమిన్ సి ఉంటుంది. ఇది రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తుంది. రోజుకు ఒక పైనాపిల్‌ను తింటే శరీరం ఇన్‌ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాడుతుంది. దీంతో జలుబు తగ్గుతుంది. రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. వ్యాధులు రాకుండా చూసుకోవచ్చు. పైనాపిల్ పండ్లలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ఆక్సీకరణ ఒత్తిడిని, వాపులను తగ్గిస్తాయి. దీని వల్ల గుండె జబ్బులు రాకుండా అడ్డుకోవచ్చు. ఈ పండ్లలో ఉండే విటమిన్ సి బీపీని నియంత్రిస్తుంది. దీంతో గుండె పోటు రాకుండా చూసుకోవచ్చు. ఇలా పైనాపిల్ పండ్లను తినడం వల్ల అనేక అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. కనుక వీటిని రోజూ మరిచిపోకుండా తినండి.